తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
సోమవారం
03 ఆగష్టు 2026
పేజీలు : 8




# దొంగల గ్రహణంతో రాథోని లిఫ్ట్ నిలిచింది..
## 2,500 ఎకరాల ఆయకట్టు బీడుగా

- మండలమంతా వరినాట్ల సందడి.. రాథోని చెరువు కింద మాత్రమే బీడు భూములు
- ఎన్.ఎస్.పీ కెనాల్ పక్కనే ఉన్నా సాగునీరు అందని దుస్థితి
- పదేపదే దొంగతనాలతో నిరుపయోగంగా మారిన ఎత్తిపోతల పథకం
- లిఫ్ట్ పునరుద్ధరణ కోసం రైతుల ఆవేదన







**పెనుబల్లి, ఆగస్టు 2 (జనంసాక్షి):** ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలంలోని దాదాపు అన్ని గ్రామాల్లో రైతులు ఇప్పటికే సుమారు 75 శాతం మేర వరి నాట్లు పూర్తి చేసి పొలాలను పచ్చదనంతో కళకళలాడిస్తున్నారు. అయితే పెనుబల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని రాథోని చెరువు కింద ఉన్న సుమారు 2,500 ఎకరాల ఆయకట్టు మాత్రం సాగునీరు అందక పూర్తిగా బీడుభూములుగా మారింది.రాథోని చెరువు చెరువుకు ఆనుకుని నాగార్జునసాగర్ ప్రాజెక్టు (ఎన్ఎస్పీ) కెనాల్‌తో పాటు ఎత్తిపోతల పథకం ఉన్నప్పటికీ, అది ప్రస్తుతం నిరుపయోగంగా మారడంతో చెరువుకు చుక్క నీరు కూడా చేరడం లేదు. ఫలితంగా చెరువు పూర్తిగా ఎండిపోగా, రైతులు ఈ ఏడాది వరినాట్లు వేయలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ ఎత్తిపోతల పథకం ద్వారా రాథోని




ఆయకట్టుతో పాటు వీఎం బంజర్, పెనుబల్లి, గంగాదేవిపాడు, గోపాలపురం, లింగగూడెం, ఎడ్లబంజర్, రామచంద్రరావు బంజర్, బయన్నగూడెం గ్రామాల మెరక భూములకు సాగునీరు అందేది. ప్రస్తుతం లిఫ్ట్ పనిచేయకపోవడంతో ఈ గ్రామాల్లోని అనేక ఎకరాలు కూడా సాగుకు దూరమయ్యాయి.రైతుల కథనం ప్రకారం, రాథోని ఎత్తిపోతల పథకానికి సంబంధించిన మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, ఇతర విద్యుత్ పరికరాలు పదేపదే గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలిస్తుండటంతో లిఫ్ట్ వ్యవస్థ పూర్తిగా దెబ్బతింది. ప్రతి సారి మరమ్మతులు చేపట్టినా మళ్లీ దొంగతనాలు జరగడంతో అధికారులు కూడా శాశ్వత పరిష్కారం చూపలేక ˇపోతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాథోని ఎత్తిపోతల పథకం సక్రమంగా పనిచేస్తే సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు చెరువుకు చేరి 2,500 ఎకరాల ఆయకట్టుతో పాటు మరో ఎనిమిది గ్రామాల రైతులకు సాగునీరు అందేదని వారు చెబుతున్నారు. ప్రస్తుతం మండలమంతా వరినాట్లతో సందడిగా కనిపిస్తుండగా, రాథోని చెరువు పరిధి మాత్రం బీడుభూములతో వెలవెలబోతోంది.దొంగతనాలకు అడ్డుకట్ట వేసి ఎత్తిపోతల పథకాన్ని వెంటనే పునరుద్ధరించాలని, రాబోయే సాగు సీజన్‌కు ముందే రైతులకు నీరు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

### ప్రజావాణికి అధికారులు
## సకాలంలో హాజరు కావాలి : కలెక్టర్ అంకిత్




**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 3 జనంసాక్షి** సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు ఉదయం 10గంటలకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయం లో, మరియు ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడు తుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.



## నిన్నటి జనంసాక్షి కథనానికి కదిలిన యంత్రాంగం
### మోటార్ రిపేర్ చేసి అడవి రామవరం గ్రామ ప్రజలకు తాగునీరు సమస్యను తీర్చిన అధికార యంత్రాంగం

**ఆళ్లపల్లి ఆగస్టు 2(జనంసాక్షి)**
మండల కేంద్రంలోని ఏజెన్సీ ఉన్న అడవిరామవరం గ్రామ ప్రజలు ప్రధాన సమస్య తాగునీరు.ఈ సందర్భంగా అడవి రామవరం గ్రామ ప్రజలు మాట్లాడుతూ నిన్నటి సమస్యను(జనంసాక్షి)పత్రికలో న్యూస్ ఎఫెక్ట్ వల్ల ఈరోజు అధికార యంత్రాంగం కదిలి వచ్చి వాటర్ మోటర్ ని రిపేర్ చేసి తాగునీటి సమస్య లేకుండా చూశారని తెలిపారు ప్రజల గుండెల్లో(జనం సాక్షి)ఎల్లప్పుడూ ప్రజల గొంతుకలో నిలిచి ఉంటుందని అభినందించారు.




నల్లగొండ ప్రతినిధి, ఆగస్టు 2,(జనం సాక్షి): నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రతి ఇంటికి 24 గంటల తాగునీటి సరఫరా అందించడంతో పాటు ప్రతి డివిజన్‌లో సీసీ రోడ్లు,డ్రైన్లు నిర్మించి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రకటించారు. అదే సమయంలో నల్గొండ మండలం కంచనపల్లి గ్రామాన్ని అన్ని సౌకర్యాలతో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.ఆదివారం మంత్రి కంచనపల్లి గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించి గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు. గ్రామానికి ఇప్పటికే హైదరాబాద్, నల్గొండ, చిట్యాల ప్రాంతాలకు అనుసంధానంగా డబుల్ రోడ్ల నిర్మాణం చేపట్టామని, రూ.11 కోట్లతో నిర్మిస్తున్న కంచనపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పనులను వచ్చే దసరా నాటికి పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని చెప్పారు. అలాగే రూ.3 కోట్లతో మంజూరైన 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ను కూడా దసరా రోజున ప్రారంభిస్తామని, అదే రోజు తన సొంత నిధులతో గ్రామంలోని ఆడబిడ్డలందరికీ పట్టుచీరలు అందజేస్తానని ప్రకటించారు.బ్రాహ్మణ వెల్లెముల ప్రాజెక్టు, ఎస్ఎల్‌బీసీ పునర్నిర్మాణ పనుల ద్వారా నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యమని,2028 ఆగస్టు నాటికి ఎస్ఎల్‌బీసీ ద్వారా జిల్లాలోని నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందించి నల్గొండను సస్యశ్యామలం చేస్తామని మంత్రి పేర్కొన్నారు. గ్రామంలో రోడ్లు, డ్రైన్లు, తాగునీరు, సాగునీటితో పాటు పాఠశాలను మోడల్‌గా తీర్చిదిద్దుతామని తెలిపారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడానికి స్వయం ఉపాధి అవకాశాలు, చిన్న పరిశ్రమలు, రైస్ మిల్లులు, గోదాముల ఏర్పాటు దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు, సన్నబియ్యం అందిస్తోందని, వచ్చే మూడేళ్లలో గ్రామానికి మరో 100 ఇందిరమ్మ ఇళ్లు మంజూరవుతాయని వెల్లడించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు కీలక వేదికలని అన్నారు. ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు వరికి బదులుగా ఆరు తడి పంటలు సాగు చేయాలని సూచించారు.గ్రామానికి ఇప్పటికే 35 ఇందిరమ్మ ఇళ్లు మంజూరుకాగా, వాటిలో 26 పూర్తయ్యాయని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో తెలంగాణ మోడల్ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు, మహిళా సంఘ భవనాల నిర్మాణం కొనసాగుతోందని, గ్రామంలో పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.

**నల్గొండను 24 గంటల తాగునీటి నగరంగా తీర్చిదిద్దుతాం: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.**

నల్గొండ తహసిల్దార్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద 64 మంది లబ్ధిదారులకు రూ.64,07,424 విలువైన చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రతి డివిజన్‌లో సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణం చేపట్టామని, ప్రతి ఇంటికి 24 గంటల తాగునీరు అందించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు.ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా రూ.83 కోట్లతో వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేయించామని, పట్టణ తాగునీటి అవసరాల కోసం అదనంగా రూ.300 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. నల్గొండ మున్సిపాలిటీ కార్పొరేషన్‌గా మారిన నేపథ్యంలో కేంద్రం నుంచి సుమారు రూ.1000 కోట్ల నిధులు వచ్చే అవకాశముందని పేర్కొన్నారు. పట్టణంలో అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు, సన్నబియ్యం అందిస్తున్నామని, ఇప్పటికే 700 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని మంత్రి తెలిపారు. ఇంకా ఇల్లు రాని వారు సొంత స్థలం ఉంటే ఈ ఏడాది దరఖాస్తు చేసు కోవాలని సూచించారు. ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమానికే కట్టుబడి ఉందని, మహిళల ఆర్థిక స్వావలంబన కోసం వడ్డీ లేని రుణాలు అందిస్తూ వాటిని సద్వి నియోగం

మిగతా 2లో

# భారతదేశ ఆర్థిక వ్యవస్థను విచ్ఛిన్నం చేస్తున్న అమెరికా

- ట్రంప్‌కు లొంగిపోయిన దేశ ప్రధాని మోదీ
- సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు






**రామన్నపేట ఆగస్టు 2 (జనంసాక్షి):** అమెరికా ఆంక్షలు, హెచ్చరికలతో భారత దేశ ఆర్థిక వ్యవస్థను విచ్ఛిన్నం చేస్తుందని సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. మండల కేంద్రంలోని ఎంజి గార్డెన్ లో ఆదివారం సిపిఎం మండల రాజకీయ శిక్షణా తరగతుల రెండవ రోజు కార్యక్రమంలో "ప్రస్తుత రాజకీయ పరిణామాలు" అనే అంశంపై రాజకీయ తరగతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ రాజకీయాలు, ఆర్థిక వ్యవస్థపై అమెరికా సామ్రాజ్యవాద విధానాలు తీవ్ర ప్రభావం చూపుతున్నాయని అన్నారు. ప్రపంచంలోని చమురు సంపద కలిగిన దేశాలపై ఆధిపత్యం సాధించడం, తమ ప్రయోజనాలకు అనుకూలంగా లేని ప్రభుత్వాలపై రాజకీయ, ఆర్థిక ఒత్తిళ్ల తీసుకురావడం అమెరికా విధానంగా మారిందని పేర్కొన్నారు. అమెరికా విధానా లకు అనుగుణంగా భారత ప్రభుత్వం వ్యవహరిస్తోందని, అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాల పట్ల ప్రధాని నరేంద్ర మోదీ తలొగ్గారని ఆయన విమర్శించారు. ఈ విధానాల ప్రభావంతో భారతదేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటోందని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, పెరుగుతున్న నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతులు?కార్మికులపై పెరుగుతున్న భారం వంటి పరిణామాలు ప్రజల జీవన ప్రమాణాలను దిగజార్చుతున్నాయని అన్నారు. దేశ ప్రజల ప్రయోజనాలను కాపాడే స్వతంత్ర ఆర్థిక విధానాలను అమలు చేయాలని, ప్రజాస్వామ్య, లౌకిక విలువలను పరిరక్షించేందుకు వామ పక్ష శక్తులను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.

విద్యావైద్యాన్ని గాలికొదిలేసిన రాష్ట్ర ప్రభుత్వం:ఎన్నికల

## హామీలను వెంటనే అమలు చేయాలి

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ జహంగీర్**

రాష్ట్రంలో విద్య, వైద్య రంగాలను ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యానికి గురిచేసిందని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ జహంగీర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రులు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని అన్నారు. ప్రభుత్వ విద్య, వైద్య రంగాలపై తగిన శ్రద్ధ, నిధులు, సిబ్బంది నియామకాలు లేకపోవడంతో పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో గత నెల రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠ శాలలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిర్వహించిన సర్వేలో మౌలిక వసతుల కొరత, ఉపాధ్యాయులు, వైద్యులు, సిబ్బంది ఖాళీలు, తాగునీరు, మరుగుదొడ్లు, మందులు, వైద్య పరికరాల కొరత వంటి అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయని తెలిపారు. ఈ సమస్యలు ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం, ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయడం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బందిని నియమించడం, అన్ని రకాల వైద్య సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
ప్రజల సంక్షేమానికి విద్య, వైద్యం పునాది రంగాలని, వాటిని బలోపేతం చేయకుండా రాష్ట్ర అభివృద్ధి సాధ్యం కాదని ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ రాజకీయ శిక్షణా తరగతులకు ప్రిన్సిపాల్ గా బొడ్డుపల్లి వెంకటేశం వ్యవహరించారు.
ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, జిల్లా కమిటి సభ్యులు వనం ఉపేందర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నర్సింహా చారి, బోయిని ఆనంద్, కందుల హనువ ంతు, కల్లూరి నగేష్, జంపాల అండాలు, మండల కమిటి సభ్యులు గొరిగే సోములు, గన్నేబోయిని విజయభాస్కర్, నాగటి ఉపేందర్, ఎండీ రషీద్,బావండ్లపల్లి బాల రాజు, ఆవనగంటి నగేష్,తోలుపునూరి శ్రీని వాస్, మేడి గణేష్, కార్యదర్శులు అంబటి మల్లారెడ్డి,మునికుంట్ల లెనిన్, పులి బిక్షం, అవనగంటి రవీందర్,గంగాదేవి మల్లేష్, అప్పం సురేందర్, మెట్టు శ్రవణ్ కుమార్, మేడి ముకుంద,శానాగొండ రాము, పుట్టల ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కానిస్టేబుల్ రిక్రూట్ మెంట్ లో జిల్లా నిరుద్యోగ యువతకు అన్యాయం:ఏ ఐ వై ఎఫ్




**రామన్నపేట, ఆగస్టు 2 (జనంసాక్షి):** అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రామన్నపేట 12వ మండల నిర్మాణ మహాసభ ఎర్ర రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు ఏల్లంకి మహేష్, పేరబోయిన మహేందర్ మాట్లాడుతూ జూలై 29న రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినటువంటి పోలీసు రిక్రూట్మెంట్ నోటిఫికేషన్ లో కోడ్ నెంబర్ 21 సివిల్ కానిస్టేబుల్, కోడ్ నెంబర్ 22 ఏఆర్ కానిస్టేబుల్ జాబితాలో యాదాద్రి భువనగిరి జిల్లా (ఖాళీలు)లేకపోవడం వల్ల జిల్లాకు సంబంధించిన నిరుద్యోగుల్లో ఆందోళన మొదలైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2021 డిసెంబర్ 317 జీవో ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లా,రాచకొండ పరిధిలో ఉండేది నల్గొండ సూర్యాపేట ఇతర జిల్లాలకు చెందిన పలువురు కానిస్టేబుళ్ల యాదాద్రి జిల్లాలో విధులకు కేటాయించ బడ్డారు. ఈ కేటాయింపు పారదర్శకంగా జరగలేదన్నారు. అనంతరం ప్రభుత్వం పోలీస్ వ్యవస్థను పునర్వ్యవస్థీకరించి యాదాద్రి భువనగిరి జిల్లాను రాచకొండ కమిషనరేట్ పరిధి నుండి వేరు చేసి 6నెలలు గడుస్తున్నప్పటికీ ఇతర జిల్లాలకు చెందిన కానిస్టేబుల్ లను వారు సంబంధిత స్థానిక కేడర్లకు బదిలీ చేయకపోవడం వల్ల నల్లగొండ, సూర్యపేట జిల్లాలో గణనీయమైన ఖాళీలు ఏర్పడ్డాయి కానీ యాదాద్రి భువనగిరి జిల్లాలో ఖాళీలు లేకుండా పోయిందని జిల్లాకు చెందిన నిరుద్యోగులకు అన్యాయం జరిగిందన్నారు. వెంటనే ఇతర జిల్లాల నుంచి వచ్చిన కానిస్టేబుళ్లను సంబంధిత స్థానిక కేడర్లకు బదిలీ చేసి వాస్తవిక ఖాళీలను గుర్తించి నోటిఫికేషన్ వెయ్యాలని ప్రభుతాన్ని డిమాండ్ చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద విద్యార్థి యువతపై జరిగిన లాఠీచార్జి ప్రజాస్వామ్యం పై దాడి అని సమగ్ర విచారణ చేసి బాధ్యులను శిక్షించాలని కోరారు. విద్యా వైద్యం ప్రవేటీకరణకు వ్యతిరేకంగా సెప్టెంబర్ 8, 9, 10 తేదీలలో యాదగిరిగుట్టలో జరిగే ఏఐవైఎఫ్ యువజన ప్రదర్శన బహిరంగ సభను విజయవంతం చేయాలని యువతకు పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కళ్లెం స్వామి,ఉపాధ్యక్షులు వినయ్ ,ప్రధాన కార్యదర్శిగా రచ్చ దయాకర్ సహాయ కార్యదర్శి కొత్త లింగస్వామి,కోశాధికారిగా ఊట్కూరి శ్రీను ఎన్నుకున్నారు. ఈ నిర్మాణ మహాసభలో సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నయీం, జిల్లా కోశాధికారి సాయి, పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి , పాండు , వీసం గాలయ్య, నాగరాజు, సంగిశెట్టి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 5న ఎన్ ఎ ఐ డబ్లు జిల్లా నాలుగో మహాసభను జయప్రదం చేయాలి

- మహిళల హక్కులు, రిజర్వేషన్ల సాధనకై పోరాడాలి
- ఎన్ ఎఫ్ ఐ డబ్లూ మోటకొండూరు మండల అధ్యక్షురాలు మంచాల రాధమ్మ
- ముత్తిరెడ్డిగూడెంలో మహాసభ కరపత్రాల ఆవిష్కరణ



**మోటకొండూరు, ఆగష్టు 2(జనంసాక్షి):** మహిళలపై జరుగుతున్న దాడులు, అణచివేతను ప్రశ్నించడంతో పాటు చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ల సాధన కోసం ఈనెల 5న ఆలేరులోని ఆర్యవైశ్య భవనంలో జరిగే భారత జాతీయ మహిళా సమాఖ్య యాదాద్రి భువనగిరి జిల్లా నాలుగో మహాసభను జయప్రదం చేయాలని మండల అధ్యక్షురాలు మంచాల రాధమ్మ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని ముత్తిరెడ్డిగూడెంలో మహాసభ కరపత్రాలను ఆమె సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాధమ్మ మాట్లాడుతూ.. దేశ జనాభాలో సగభాగంగా ఉన్న మహిళల పరిస్థితి స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా ఆశించిన స్థాయిలో మెరుగుపడలేదన్నారు. వరకట్న వేధింపులు, గృహహింస, అత్యాచారాలు, సైబర్ నేరాలు, భ్రూణహత్యలను నివారించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయడంలో జరుగుతున్న జాప్యాన్ని ఆమె ప్రశ్నించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో మహిళల హక్కులు, సామాజిక న్యాయం, సమానత్వం కోసం భవిష్యత్తు ఉద్యమాలకు ఈ నాలుగో మహాసభ పోరాట వేదిక కానుందని తెలిపారు. కావున జిల్లాలోని మహిళలంతా అధిక సంఖ్యలో తరలివచ్చి మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకురాళ్లు పశువుల కలమ్మ, దూసేటి అందాలు, పంతులు లక్ష్మి, ఎరకల మమత, హేమలత, వంగరక్క అండాలు, కొప్పుల లావణ్య, గంగం పోనీ, మంగమ్మ, ఆడెపు లక్ష్మి, పంతుల నరసమ్మ, కందుల లక్ష్మి, పంతుల జానమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గుర్రంపోడులో ఘనంగా ప్రెస్ క్లబ్ ప్రథమ వార్షికోత్సవం

**ముఖ్యఅతిథిగా హాజరైన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి**



**గుర్రంపోడు, ఆగస్టు 2 (జనంసాక్షి)** నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రంలో ఆదివారం ప్రెస్ క్లబ్ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రెస్ క్లబ్ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బుసిరెడ్డి పాండురంగారెడ్డి మాట్లాడుతూ.. సమాజ శ్రేయస్సు కోసం, ప్రజల సమస్యలను వెలుగులోకి తెచ్చేందుకు జర్నలిస్టులు నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. సమాజ అభివృద్ధిలో మీడియా పాత్ర కీలకమైనదని ఆయన కొనియాడారు. ఆకట్టుకున్న క్యారమ్స్ పోటీలు ప్రెస్ క్లబ్ ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని స్థానికులకు నిర్వహించిన క్యారమ్స్ పోటీలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచి గెలుపొందిన విజేతలకు షేక్ మహబూబ్ పాషా, మేడి వెంకన్న, కేసాని వెంకట్ రెడ్డి, కూనూరు సైదిరెడ్డి, ఇనుపాముల రామారావులు ముఖ్య అతిథులతో కలిసి బహుమతులను అందజేశారు. ఈ వేడుకల్లో ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు, బుసిరెడ్డి ఫౌండేషన్ ప్రతినిధులు మరియు స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కంచనపల్లిని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తాం: మంత్రి కోమటిరెడ్డి

చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని, నల్గొండ పట్టణంలో రోడ్లు, డ్రైన్లు, తాగునీటి సదుపాయాల విస్తరణలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని అన్నారు. రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు వంటి పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమానికి ముందు మంత్రి సాయినగర్‌లో అమృత్-2 పథకం కింద నిర్మాణంలో ఉన్న భారీ డ్రైన్ పనులను పరిశీలించి, పనులను వేగవంతం చేసి సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కార్పొరేషన్‌లో అమలవుతున్న అమృత్-2 పనుల పురోగతిపై పబ్లిక్ హెల్త్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, కార్పొరేటర్ రఫీ ఉద్దీన్, తహసిల్దార్ పరశురాం, ఎంపీడీవో యాకూబ్ నాయక్, గ్రామ సర్పంచ్ మహేశ్వరి, మాజీ జెడ్పీటీసీలు గుమ్మల మోహన్ రెడ్డి, లక్ష్మయ్య, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హామీలు నెరవేర్చని కాంగ్రెస్‌కు ప్రజలే బుద్ధి చెబుతారు

## బీఎస్పీ చాడ సెక్టార్ అధ్యక్షుడు గంధమల్ల రామ్‌నర్సయ్య

## ఫీజు రీయింబర్స్‌మెంట్, రుణమాఫీ వెంటనే అమలు చేయాలని డిమాండ్

**మోటకొండూరు, ఆగస్టు 2 (జనంసాక్షి):** మండల పరిధిలోని చాడ సెక్టార్ బీఎస్పీ అధ్యక్షుడిగా తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షుడు గంధమల్ల లింగస్వామికి నూతన సెక్టార్ అధ్యక్షుడు గంధమల్ల రామ్‌నర్సయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... సెక్టార్ పరిధిలో పార్టీని బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని, రైతులకు సంపూర్ణ రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మహిళలకు నెలకు రూ. 2,500 ఇస్తామని చెప్పిన హామీని తక్షణమే అమలు చేయాలని కోరారు. ఆత్మకూరు మండలంలో రోడ్డు రవాణా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని, వెంటనే రహదారులకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఎన్నికల సమయంలో 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం... ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ప్రజలే గద్దె దించే రోజు దగ్గర్లోనే ఉందని ఆయన హెచ్చరించారు.







# పోలీస్ కానిస్టేబుల్ రిక్రూట్ మెంట్‌లో జిల్లా నిరుద్యోగ యువతకు అన్యాయం -ఏఐవైఎఫ్

**వలిగొండ, ఆగస్టు 2 (జనంసాక్షి )**

అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) వలిగొండ మండల సమితి సమావేశం మేడి దేవేందర్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు ఏల్లంకి మహేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ జూలై 29న రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినటువంటి పోలీసు రిక్రూట్మెంట్ నోటిఫికేషన్ లో కోడ్ నెంబర్ 21 సివిల్ కానిస్టేబుల్ , కోడ్ నెంబర్ 22 ఏఆర్ కానిస్టేబుల్ జాబితాలో యాదాద్రి భువనగిరి జిల్లా (ఖాళీలు)లేకపోవడం వల్ల జిల్లాకు సంబంధించిన నిరుద్యోగుల్లో ఆందోళన మొదలైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2021 డిసెంబర్ 317 జీవో ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లా,రాచకొండ పరిధిలో ఉండేది నల్గొండ సూర్యాపేట ఇతర జిల్లాలకు చెందిన పలువురు కానిస్టేబుళ్లు యాదాద్రి జిల్లాలో విధులకు కేటాయించబడ్డారు ఈ కేటాయింపు పారదర్శకంగా జరగలేదన్నారు. అనంతరం ప్రభుత్వం పోలీస్ వ్యవస్థను పునర్వ్యవస్థీకరించి యాదాద్రి భువనగిరి జిల్లాను రాచకొండ కమిషనరేట్ పరిధి నుండి వేరు చేసి 6నెలలు గడుస్తున్నప్పటికీ ఇతర జిల్లాలకు చెందిన కానిస్టేబుల్ లను వారు సంబంధిత స్థానిక కేడర్లకు బదిలీ చేయకపోవడం వల్ల నల్లగొండ సూర్యపేట జిల్లాలో గణనీయమైన ఖాళీలు ఏర్పడ్డాయి కానీ యాదాద్రి భువనగిరి జిల్లాలో ఖాళీలు లేకుండా పోయింది. జిల్లాకు చెందిన నిరుద్యోగులకు అన్యాయం జరిగిందన్నారు. వెంటనే ఇతర జిల్లాల నుంచి వచ్చిన కానిస్టేబుళ్లను సంబంధిత స్థానిక కేడర్లకు బదిలీ చేసి వాస్తవిక ఖాళీలను గుర్తించి నోటిఫికేషన్ వెయ్యాలని ప్రభుతాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎండి నయీమ్, వలిగొండ మండల కార్యదర్శి సుద్దాల సాయికుమార్, మండల సహాయ కార్యదర్శి గుండె గాని నాగరాజు, మండల ఉపాధ్యక్షులు కనక బోయిన నందు, కార్యవర్గ సభ్యులు సంఘీ కృష్ణ, కన్నెబోయిన శివ సాయి, ఫణి ధర్, తదితరులు పాల్గొన్నారు.



# యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎన్నిక

**వలిగొండ, ఆగస్టు 2 (జనం సాక్షి )**

మండలంలోని వివిధ గ్రామాలకు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుల ఎన్నికను భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి పిలుపుమేరకు మండల పరిధిలోని అన్ని గ్రామాలకు యువజన కాంగ్రెస్ అధ్యక్షుల ఎన్నికను అదివారం నిర్వహించడం జరుగినది. వలిగొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మైసోళ్ళ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో గురనాధ్ పల్లి, చిత్తపురం, టేకులసోమారం గ్రామల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గా,కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీకి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మైసోళ్ళ ప్రవీణ్ కుమార్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెల్మినేటి సురేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి నరముల నవీన్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు చేగురి బాలు,అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కొంతం నవీన్,మండల ఉపాధ్యక్షులు ఓర్సు మనోజ్ పలుసం మచ్చగిరి మండల ప్రధాన కార్యదర్శి తోట సాయి,మధు యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట జెకెఏ కరాటే విద్యార్థుల ప్రతిభ

**సూర్యాపేట (జనంసాక్షి):**

మహాబూబ్ కరాటే స్పోర్ట్స్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో ఖమ్మం నందు సౌత్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ 2026ను ఆదివారం నిర్వహించారు.సూర్యాపేట జిల్లా జపాన్ కరాటే అసోసియేషన్ వరల్డ్ ఫెడరేషన్ ఇండియా సీనియర్ కరాటే మాస్టర్ సయ్యద్ విద్యార్థులు వివిధ ఏజ్ విభాగాలలో పాల్గొని మెడల్స్ సాధించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అండర్ 12 బాలికల కేటగిరి కటాస్ విభాగం నందు షేక్ ఫరీజా గోల్డ్ మెడల్, షేక్ నౌరిన్ బ్రాంజ్ మెడల్, అండర్ 10 గర్ల్స్ కటాస్ నందు సహస్ర గోల్డ్ మెడల్ సాధించినట్లు తెలిపారు.అండర్ టెన్ ఇయర్స్ గ్రూప్ ఏ బాయ్స్ కటాస్ విభాగం నందు కేతన్ రెడ్డి గోల్డ్ మెడల్ సాధించినట్లు తెలిపారు.గ్రూపు బి నందు ఆదిత్య బ్రాంజ్ మెడల్, గ్రూప్ సి నందు మొహమ్మద్ సిల్వర్ మెడల్ సాధించారని అన్నారు.మెడల్స్ సాధించిన విద్యార్థులకు టోర్నమెంట్ ఆర్గనైజర్ మహబూబ్ పాషా, టోర్నమెంట్ చీఫ్ రెఫ్రి అండ్ జడ్జ్ చంద్రశేఖర్, సీనియర్ కరాటే మాస్టర్స్ కళ్యాణి, ఖాసిం విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.





# మైనర్ డ్రైవింగ్‌పై పోలీసుల ప్రత్యేక తనిఖీలు

## తల్లిదండ్రులకు కౌన్సెలింగ్:డిఎస్పీ శివరాం రెడ్డి

**నల్లగొండ,ఆగస్టు 2,(జనం సాక్షి):**

నల్గొండ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శాంతినగర్ కాలనీ రోడ్డుపై పోలీసులు నిర్వహించిన ప్రత్యేక తనిఖీలలో ఒక మైనర్ బాలుడు వాహనం నడుపుతూ పట్టుబడ్డాడు.ఈ తనిఖీలను నల్గొండ డీఎస్పీ శ్రీ శివరాం రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. తనిఖీల సందర్భంగా మైనర్ బాలుడిని గుర్తించిన పోలీసులు, అతనికి మరియు అతని తల్లిదండ్రులకు మైనర్ డ్రైవింగ్ వల్ల కలిగే ప్రమాదాలు, చట్టపరమైన పరిణామాలు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ కౌన్సెలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం చట్టవిరుద్ధమే కాకుండా వారి ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు కలిగిస్తుందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ మైనర్లకు వాహనాలు నడపడానికి అవకాశం ఇవ్వవద్దని సూచించారు.మైనర్ డ్రైవింగ్‌ను పూర్తిగా నిరోధించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించి, అమూల్యమైన ప్రాణాలను కాపాడవచ్చని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటిస్తూ రోడ్డు భద్రతకు సహకరించాలని కోరారు.




# విద్యార్థుల భద్రత మా ప్రధమ ప్రాధాన్యత

**వలిగొండ, ఆగస్టు 2 (జనం సాక్షి )**

విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని శిథిలావస్థకు చేరుకున్న మండలంలోని వేములకొండ గ్రామంలో పాలకవర్గం ఆధ్వర్యంలో పాఠశాల భవనం బలహీనంగా మారడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు కు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని అధికారులు గుర్తించారు.దీంతో ఉన్నతాధికారుల అనుమతులు తీసుకుని అన్ని భద్రతా చర్యలు పాటిస్తూ పాత భవనాన్ని కూల్చివేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఏర్పుల వెంకటేశం, ఉప సర్పంచ్ అంబటి సాయికుమార్ మాట్లాడుతూ.... విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, త్వరలోనే ఆ స్థలంలో నూతన పాఠశాల భవన నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు.

# చేసిన సేవలే గుర్తింపునిస్తాయి

**సూర్యాపేట(జనంసాక్షి):**

జిల్లా కేంద్రంలోని అంతటి విజయ్ బ్యాంకెట్ హాల్ లో ఆదివారం గవర్నమెంట్ హై స్కూల్ నెంబర్ టూ స్కూల్ అసిస్టెంట్ ఏనుగుతల రమేష్ ఉద్యోగ విరమణ అభినందన సభను, ఏనుగుతల రమేష్ కళావతి షష్టిపూర్తి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు హాజరైన పలువురు ప్రముఖులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ తప్పదని అన్నారు.ఎంతోమంది విద్యార్థుల అభ్యున్నతికి ఆయన

కృషి చేశారని కొనియాడారు.ఉద్యోగ కాలంలో అందించే సేవలతోనే ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు.ఉద్యోగ విరమణ అనంతర జీవితం ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు.అనంతరం ఏనుగుతల రమేష్ కళావతి దంపతులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం ఉదయశ్రీ, ఉపాధ్యాయులు అంకతి వెంకన్న, వెంకటేశ్వర్లు, కరుణాకర్, శ్రీరాములు, సాయికృష్ణ, శ్రీజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# నారగుట్టను నాశనం చేయొద్దు : క్రషర్ వ్యతిరేక జేఏసీ

**భువనగిరి, ఆగస్టు 2 (జనం సాక్షి)**
తుక్కాపురం గ్రామ పరిధిలోని నారగుట్ట సమీపంలోని సర్వే నెంబర్లు 119, 139లో ఏర్పాటు చేయనున్న ఆర్.కే. స్టోన్ ఇండస్ట్రీ క్రషర్‌కు ఇచ్చిన అనుమతులను వెంటనే రద్దు చేయాలని క్రషర్ వ్యతిరేక కమిటీ జేఏసీ (ఏంఅ) డిమాండ్ చేసింది. నారగుట్ట పరిరక్షణ కోసం జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు, రైతులు, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ పుట్ట వీరేష్ యాదవ్ మాట్లాడుతూ, నారగుట్ట ప్రాంతం భవిష్యత్తులో నివాస గృహాలు, గురుకుల పాఠశాలలు, హాస్టళ్లు, ప్రభుత్వ కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి అత్యంత అనుకూలమైన భూమి అని తెలిపారు. అలాంటి విలువైన భూమిని క్రషర్ పరిశ్రమకు కేటాయించడం జిల్లా ప్రజల ప్రయోజనాలకు విరుద్ధమని ఆయన విమర్శించారు.

జిల్లా కలెక్టర్‌తో పాటు సంబంధిత అధికారులు స్వయంగా నారగుట్ట ప్రాంతాన్ని సందర్శించి వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని కోరారు. ఈ ప్రాంతాన్ని ఒక్కసారి పరిశీలిస్తే క్రషర్‌కు అనుమతి ఇవ్వడం ఎంత అన్యాయమో స్పష్టంగా అర్థమవుతుందని అన్నారు.



జేఏసీ కో-కన్వీనర్ పాక వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ, ప్రజల అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకోకుండా క్రషర్ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వడం సమంజసం కాదన్నారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, భవిష్యత్ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని అనుమతులను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో తుక్కాపురం సర్పంచ్ జనగాం పాండు, నమాత్‌పల్లి సర్పంచ్ అతికం అరుణ?లక్ష్మీనారాయణ గౌడ్, మాజీ సర్పంచ్ నోముల మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాసాల మల్లేష్ యాదవ్, జేఏసీ నాయకులు జనగాం సత్తయ్య, నల్లమాసు కుమార్ గౌడ్, పెద్దిటి కొండల్ రెడ్డి, రాసాల లింగస్వామి యాదవ్, ఎలకొండ సుధాకర్ రెడ్డి, జక్కుల ఉప్పలయ్య, ముంత సతీష్ యాదవ్, రత్నపురం సురేందర్, గొర్ల నరేష్ యాదవ్, వల్లపు సతీష్ యాదవ్, ఏడుమేకల మహేష్ యాదవ్, ఎలకొండ శేఖర్ రెడ్డి, రత్నపురం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. నాలుగు గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ఉపసర్పంచులు, వార్డ్ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, రైతులు, యువజన సంఘాల ప్రతినిధులు భారీ సంఖ్యలో హాజరై క్రషర్ ఏర్పాటును పూర్తిగా రద్దు చేయాలని, భవిష్యత్తులో ఎలాంటి అనుమతులు మంజూరు చేయకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అవసరమైతే ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని జేఏసీ నాయకులు హెచ్చరించారు.



## బోనాల పండుగ ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం

**బీబీనగర్ (జనంసాక్షి):**
మండలంలోని రాయరావుపేట, నెమురగొముల, జమీలాపేట గ్రామాల్లో ఆదివారం బోనాల పండుగ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఉత్సవాలలో పాల్గొని గ్రామదేవతలను దర్శించుకున్నారు. ఎమ్మెల్యేకు ఆయా గ్రామాల నాయకులు ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ శ్యామ్ గౌడ్, మాజీ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, గడ్డం బాల్రెడ్డి, గూడూరు నిఖిల్ రెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ వాకిటి చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి, సర్పంచులు బొర్ర రమేష్, ఎర్రబోతు స్వర్ణలత కృష్ణ, బండారి మహేందర్, నాయకులు మెట్టు మోహన్ రెడ్డి, కొమ్మిడి సుభాష్ రెడ్డి, దండెం ప్రభాకర్, పాలకూరి జంగయ్య గౌడ్, గంగదారి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.




## విజయవంతంగా ముగిసిన ఏఐటీయుసీ జిల్లా మూడవ మహాసభలు

**మూడోసారి ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మేకల శ్రీనివాస్ రావు ఎన్నిక**

**సూర్యాపేట (జనంసాక్షి):**
ప్రజలు, కార్మికులు, కర్షకులు ఎదుర్కొనే ప్రతి సమస్యపై ఏఐటియుసి సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాస్ రావు అన్నారు. ఏఐటీయుసీ సూర్యాపేట జిల్లా మూడవ మహాసభల సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని ధర్మ బిక్షం భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 5100 సభ్యత్వాలు పూర్తి చేసుకోగా 350 మంది ప్రతినిధులతో సభ విజయవంతంగా ముగిసిందన్నారు. రాష్ట్రంలో ప్రజలు, కార్మికులు, కర్షకులు ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికై ఈ మహాసభల్లో పలు తీర్మానాలు చేసినట్లు వెల్లడించారు. ప్రస్తుతం పని చేస్తున్న కాంట్రాక్ట్,అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలన్నారు. హెల్త్ ఇన్సూరెన్స్, ఈఎస్ఐ లిమిటేషన్ ఎత్తివేసి అందరికీ వర్తించేలా చూడాలన్నారు. చిన్న, పెద్ద పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. ప్రస్తుతం ఎల్ నినో ప్రభావంతో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ప్రాజెక్టుల్లో ఉన్న నీటితో చెరువులను నింపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన హామీ మేరకు నెలకు 2500లు, ఆటో కార్మికులకు నెలకు పదిహేను వేల జీవనభృతి అమలు చేయాలన్నారు. ప్రస్తుతం సూర్యాపేట రైలు మార్గం ప్రజలకు కలగానే మిగిలిందని, బుల్లెట్ ట్రైన్ విషయంలో అలైన్మెంట్ మార్చడం సరికాదన్నారు. మొదట అనుకున్న ప్రకారంగా సూర్యాపేట మీదుగా అమరావతి అలైన్మెంట్ ను పునరుద్ధరించాలని అన్నారు. అనేక సమస్యలపై పోరాటాలు నిర్వహించేందుకు తీర్మానాలు చేసినట్లు తెలిపారు. 35 మందితో ఏఐటియుసి జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. 15 మంది కార్యవర్గ సభ్యులు, 9 మంది ఆఫీస్ బేరర్స్ తో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజు సమక్షంలో కమిటీ వేయడం జరిగిందన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా మేకల శ్రీనివాస్ రావు, గౌరవ అధ్యక్షులుగా దంతాల రాంబాబు, అధ్యక్షులుగా జడ శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా గూగులోతు రాజారాం, ఉపాధ్యక్షులుగా శ్యాంసుందర్, నకిరకంటి కవిత, ఆర్గనైజర్ గా ఎస్ కె లతీఫ్, సహాయ కార్యదర్శిగా సుధాకర్ రెడ్డి, కోశాధికారిగా రాఘవరెడ్డి, గౌరవ సలహాదారులుగా చామల అశోక్, పోతురాజు సత్యనారాయణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సంఘ అధ్యక్షులు జడ శ్రీనివాస్, జిల్లా గౌరవ అధ్యక్షులు దంతాల రాంబాబు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోతు రాజారాం, సుధాకర్ రెడ్డి, గౌరవ సలహాదారు అశోక్, సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## చాడ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక

**○సంఘం అధ్యక్షుడిగా గంధమల్ల దిలీప్ ఏకగ్రీవ ఎన్నిక ○అంబేద్కర్ ఆశయ సాధనకు యువత కృషి చేయాలి**

**మోటకొండూరు, ఆగష్టు 2(జనం సాక్షి):**
మోటకొండూరు మండల పరిధిలోని చాడ గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం గ్రామ యువకులు, పెద్దల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పాత కార్యవర్గం పదవీకాలం ముగియడంతో, సంఘం సభ్యులంతా ప్రత్యేకంగా సమావేశమై నూతన కమిటీని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ.. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనకు, బహుజనుల అభ్యున్నతికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. గ్రామంలోని యువతను ఐక్యం చేస్తూ, విద్యాభివృద్ధికి మరియు సామాజిక సేవా కార్యక్రమాలకు పెద్దపీట వేస్తామన్నారు. గ్రామ అభివృద్ధిలో యువజన సంఘం ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. ఈ ఎన్నికలలో అధ్యక్షుడు గంధమల్ల దిలీప్ ఉపాధ్యక్షులు పంగా సాయితేజ, పట్నం పవన్,ప్రధాన కార్యదర్శి గంధమల్ల పవన్ కుమార్,సెక్రటరీ ,వంగపల్లి పవన్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ బర్మల రాజేష్,సలహాదారులు గంధమల్ల శ్రీనివాస్, వంగపల్లి దేవేందర్, పంగా చిరంజీవి, బర్మల ప్రభాకర్, మంగ



బిక్షపతి, అబ్రహం, ముస్త్యాల శ్రీకాంత్, ముస్త్యాల కృష్ణ లు ఎన్నిక కాగా. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యుడు మహేష్ తో పాటు గ్రామ పెద్దలు, యువజన సంఘం సభ్యులు మరియు కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు.

# ఇళ్ల స్థలాలు ఇవ్వకపోతే గుడిసెల ఉద్యమం

**సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ**

**భువనగిరి, ఆగస్టు 2 (జనంసాక్షి)**
700 సర్వే నంబర్ పరిధిలో అర్హులైన ప్రతి లబ్ధిదారునికి వెంటనే ఇళ్ల స్థలాలను చదును చేసి ప్లాట్లు కేటాయించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం 700 సర్వే నంబర్ ప్రాంతంలో సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన వంటావార్పు కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. 2005లో పట్టాలు పంపిణీ చేసినప్పటికీ 21 సంవత్సరాలు గడిచినా లబ్ధిదారులకు స్థలాలు చూపించకుండా అధికారులు కాలయాపన చేస్తున్నారని ఆమె విమర్శించారు. సమస్య పరిష్కారం కోసం పలుమార్లు అధికారులకు, స్థానిక ఎమ్మెల్యేకు వినతిపత్రాలు అందజేసినా ఫలితం లేకపోయిందన్నారు. ఎమ్మెల్యే సర్వే పూర్తి చేసి స్థలాలను అభివృద్ధి చేస్తామని హామీ



ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు హద్దులు నిర్ణయించడం తప్ప మరే పనీ జరగలేదని పేర్కొన్నారు. పది రోజుల్లో స్థలాలను చదును చేసి అర్హులందరికీ ప్లాట్లు అప్పగించాలని, లేనిపక్షంలో మరోసారి 700 సర్వే నంబర్ వద్ద గుడిసెలు వేసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇళ్ల స్థలాల సమస్యను ప్రభుత్వం, అధికారులు, స్థానిక ఎమ్మెల్యే తక్షణమే పరిష్కరించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, నాయకులు గంధమల మాతయ్య, వోల్దాస్ అంజయ్య, బర్ల వెంకటేష్, కొత్త లక్ష్మయ్య, నరాల నరసింహ, దొడ్డి శంకర్, సత్తిబాబు, కొత్త లలిత, నార కళమ్మ, వరమ్మ, ఇక్కుర్తి కళావతి, రంగాపురం రేణుక, వసుంధర సుమతి, గౌసియా బేగం, అరిఫ్హా బేగం, ఆడెపు మౌనిక, తులసి తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి సలామతి కోసం దువా చేసిన దోస్తులు

### ఫ్రెండ్ షిప్ డే వేళ ప్రాణ స్నేహితుడికి సెహత్ కే ఫూల్‌తో ఘన సన్మానం



**కొండమల్లేపల్లి, ఆగష్టు 02 (జనంసాక్షి):**
స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రాణ స్నేహితులు తమ ఆత్మీయ మిత్రుడైన అబ్దుల్ ఖాదర్ (బాబా భాయ్)కి ఆదివారం సెహత్ కే ఫూల్ తో ఘనంగా సన్మానించారు. స్నేహితుడికి శాలువా, పూలమాలలు అలంకరించి స్నేహితులతో పాటు వారి కుటుంబ సభ్యులు కలిసి వారి భద్రత మంచి ఆరోగ్యం, ఆనందం, క్షేమం, దీర్ఘాయుష్షు కోసం దుఆ చేశారు. తమ మధ్య ఉన్న చిరకాల స్నేహబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఒకరినొకరు అభినందించుకుంటూ స్నేహం అనేది జీవితాంతం నిలిచే అమూల్యమైన బంధమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ఆప్యాయ వాతావరణంలో నిర్వహించబడగా స్నేహితులందరూ ఒకరికి ఒకరు స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీద్ మౌలానా, శంషోద్దీన్, ఖాదర్ పాషా, ఆహేమాద్, ముస్తఫా, షకీల్, రజాక్, థౌఫీక్, ఆబిద్, అబ్దుల్ రహీం, జలీల్, ముజఫ్ఫార్, జూనెద్ లాల, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిజమైన ఉద్యమకారులను గుర్తించి న్యాయం చేయాలి

**సూర్యాపేట(జనంసాక్షి) :**



ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేకే కమిటీని కలిసేందుకు ఆదివారం జిల్లా కేంద్రం నుండి దొండ శ్రీను ఆధ్వర్యంలో పలువురు ఉద్యమకారులు హైదరాబాద్ కు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన నిజమైన ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమంలో వేలాది మంది పాల్గొని ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఎన్నో త్యాగాలు చేశారని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. ఉద్యమకారులకు ఫ్యూచర్ సిటీ సమీపంలో 250 గజాల స్థలాన్ని కేటాయించి ప్రభుత్వమే ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారులకు బస్సు పాస్, హెల్త్ కార్డు సౌకర్యం, ఉద్యోగాలలో ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలని అన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం కోసం పోరాడిన ఉద్యమకారులకు న్యాయం చేసే విషయంలో ఆలస్యం చేయవద్దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు వనిత, బారీఖాన్, ఎస్ఎస్ సాజిద్ ఖాన్, కందుల రమేష్, మామిడిశెట్టి అంజయ్య, గుడుగుంట్ల గోవర్ధన్, రాపోలు గోవర్ధన్, చకిలం రవిప్రసాద్, నూకల నాగరాజు, సికిందర్, కట్ట రాజు తదితరులు పాల్గొన్నారు.

## 100% పూర్తయిన ఎస్ఐఆర్ ప్రక్రియ

### సర్పంచ్ అరూరి నరేష్



**మాడుగులపల్లి ఆగస్టు 2 (జనం సాక్షి):**
మాడుగులపల్లి గ్రామపంచాయతీ పరిధిలో చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమం 100 శాతం విజయవంతంగా పూర్తయిందని సర్పంచ్ అరూరి నరేష్ ఒక ప్రకటనలో తెలిపారు ఓటు హక్కు నమోదు, మార్పులు-చేర్పుల ప్రక్రియలో గ్రామ ప్రజలు విశేషంగా భాగస్వాములయ్యారని పేర్కొన్నారు ఎన్యూమరేషన్ పత్రాలలో సరైన, పూర్తి సమాచారాన్ని అందిస్తూ ప్రజలు అందించిన సహకారం అభినందనీయమన్నారు బీఎల్వోలు నిబద్ధతతో వ్యవహరించి నమోదు ప్రక్రియను సకాలంలో పూర్తి చేశారని తెలిపారు ప్రజా సహకారం, అధికారుల సమన్వయం తోనే ఈ కార్యక్రమం విజయవంతమైందని సర్పంచ్ నరేష్ వెల్లడించారు.



## ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ సహజం

**సూర్యాపేట(జనంసాక్షి):**
ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ సహజమేనని మెదక్ జిల్లా అడిషనల్ కలెక్టర్ మెంచు నగేష్, ప్రొఫెసర్ పున్నయ్య, ఏసిపి పులుసు సత్తయ్య అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని జీవీవీ ఫంక్షన్ హాల్ లో కేసారం ఎంపీయుపిఎస్ స్కూల్ అసిస్టెంట్ బండపల్లి వెంకన్న ఉద్యోగ విరమణ సన్మానోత్సవ అభినందన సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ ఉద్యోగ జీవితం ముగిసినా అందించ సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని అన్నారు. బండ్లపల్లి వెంకన్న తన ఉద్యోగ జీవితంలో నిబద్ధతతో విధులు నిర్వహించి అందరి మన్ననలు పొందారని కొనియాడారు. ఉపాధ్యాయులుగా ఉద్యోగ నిర్వహణలో ఎందరో విద్యార్థుల బంగారు భవిష్యత్తు బాటలు వేశారని అన్నారు. ఉపాధ్యాయులుగా ఉద్యోగంలో చేరక మందు జర్నలిస్టుగా కూడా సేవలను అందించి ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు. పదవీ విరమణ అనంతరం కూడా ఆరోగ్యంగా, ఆనందంగా కుటుంబ సభ్యులతో జీవించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బండ్లపల్లి వెంకన్న విజయనిర్మల దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జయమ్మ, ఆపస్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు తీకుళ్ల సాయిరెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ డేగల జనార్ధన్, టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముప్పాని కృష్ణారెడ్డి, టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుప్పాల వీరన్న, శ్రీహర్ష, శ్రీఫణిష్, యాదయ్య, మార్కొండయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## ఎర్రకోట లో జరిగే స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు కోదాడ విద్యార్థులు

**కోదాడ,( జనం సాక్షి):**
స్వాతంత్ర్యం నుండి వికసిత్ భారత్ 1947 నుండి 2047 వరకు అనే అంశంపై భారత రక్షణ మంత్రిత్వ శాఖ నిర్వహించిన జాతీయ చిత్రలేఖన పోటీలుజూన్ 1 నుంచి జూలై 15 వరకు ఆన్లైన్ వేదికగా నిర్వహించారు. ఈ పోటీల్లో దేశ వ్యాప్తంగా 9,390 మంది పాల్గొన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన88 మందిని న్యూఢిల్లీ లో ఎర్రకోట వద్ద జరిగేభారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని తిలకించేందుకు ఆహ్వానించారు. ఈ పోటీల్లో పాల్గొన్న కోదాడ తేజ విద్యాలయ విద్యార్థులు ఓరుగంటి సింధు సునయన, మీగడ యశస్వినిఅద్భుతమైన ప్రతిభ చూపి ఎర్రకోటలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు చూడటానికి ఎంపికయ్యారు. విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి అవకాశం ఉంది. స్వాతంత్ర్యం నుంచి వికసిత్ భారత్?2047 వరకు భారతదేశ సృజనాత్మకత ప్రగతిని, కళాత్మక నైపుణ్యంతో అద్భుతంగా చిత్రీకరించడం వలన విద్యార్థులు ఈ ఆహ్వానం అందుకోవడం జరిగింది. ఎంపికైన విద్యార్థులను తేజ విద్యాలయ ప్రిన్సిపాల్ ఉస్తేల రమాదేవి చిత్రలేఖనం ఉపాధ్యాయుడు రమేష్ అభినందనలు తెలియజేసారు.

## రోడ్డు ప్రమాదము లో తాపీ మేస్త్రి మృతి

కనగల్లు, ఆగస్టు 2 (జనం సాక్షి)



రోజువారీగ కూలి పనులు చేయడానికి ఇంటి నుంచి బయలుదేరిన గుర్రం పోడు మండలం కొప్పోలు గ్రామానికి చెందిన అంతటి చంద్రయ్య ( 55) మారేపల్లి గ్రామానికి వెళుతున్న సమయంలో మండలం పరిధిలోని ఎం గౌరారం సమీపంలో టీవీఎస్ ఎక్సెల్ పై వెళుతున్న చంద్రయ్యను వెనకనుంచి ట్రాక్టర్ బలంగా ఢీకొనడంతో తీవ్ర గాయాలు తగిలి స్పృహ కోల్పోయిన చంద్రయ్యను స్థానికులు ప్రథమ చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. రోడ్డు ప్రమాదానికి గల పూర్తి వివరాలను స్థానిక పోలీసులు వెల్లడించలేదు.

## ఆగస్ట్ 10న నిర్వహించే "జైల్ భరో" కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం పిలుపు



**చౌటుప్పల్ ఆగస్టు 2(జనంసాక్షి)**
క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వ ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలపై , బిజెపి అవలంబిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలను నిరసిస్తూ సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు)అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్), అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐఏడబ్ల్యూ)ల పిలుపు మేరకు 2026 ఆగస్టు 10న నిర్వహించనున్న దేశ వ్యాప్త "జైల్ భరో" కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం పిలుపునిచ్చారు. పట్టణంలోని కందాల రంగారెడ్డి భవనంలో ఆగస్ట్ 10 న జరిగే జైల్ బరో కార్యక్రమం జయప్రదం కోరుతూ సి ఐ టి యు,రైతు సంఘం,వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సిఐటియు జిల్లా కోశాధికారి యండి పాషా అధ్యక్షతన మండల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కల్లూరి మల్లేశం, రైతు సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు గంగదేవి సైదులు లతో కలిసి ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్ల అమలుకు నోటిఫై చేస్తూ, కార్మికులు సుదీర్ఘ పోరాటాలతో సాధించుకున్న హక్కులను కాలరాసిందని,రోజువారీ పని గంటలను 8 నుండి 12 గంటలకు పెంచడం, 'హైర్, ఫైర్' విధానాలు తీసుకురావడం, కనీస వేతనాలు, సామాజిక భద్రతను పక్కనబెట్టడాన్ని తీవ్రంగా నిరసించారు. 4 లేబర్ కోడ్లను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.
విదేశీ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల వల్ల దేశీయ వ్యవసాయోత్పత్తుల ధరలు పడిపోయి రైతులు దివాళా తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సు చేసిన విధంగా పంటల వ్యయంపై 50 శాతం కలిపి మద్దతు ధరలు ఇవ్వాలని, రుణవిమోచన చట్టం చేయాలని డిమాండ్ చేశారు.
2005 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి, దాని బడ్జెట్‌ను తగ్గించే కుట్రలను అడ్డుకోవాలని సూచించారు. వి బి జి రామ్ జి పథకాన్ని రద్దు చేసి పాత ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సవరణ బిల్లు-2025ను ఉపసంహరించుకోవాలని, ఉచిత విద్యుత్ రద్దు కుట్రలను నిలిపివేయాలని, అలాగే ఆహార భద్రతా చట్టంలో పేదలకు నాణ్యమైన బియ్యం కోత విధింపు చర్యలను విరమించుకోవాలని స్పష్టం చేశారు.
దేశ స్వాతంత్ర్యం కోసం సాగిన 'క్విట్ ఇండియా' ఉద్యమ స్ఫూర్తితో, కార్పొరేట్ పెట్టుబడిదారులు మతోన్మాదులకు వ్యతిరేకంగా కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు ఏకమై పోరాడాలని ఆయన కోరారు. ఆగస్టు 10న జరిగే జైల్ భరో ఆందోళనల్లో వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షులు గోశిక కరుణాకర్, ప్రజా సంఘాల నాయకులు చీరిక సంజీవరెడ్డి, ఆకుల ధర్మయ్య, బొడ్డు అంజిరెడ్డి, చింతల సుదర్శన్, చిమకండ్ల శ్రీరాములు, బత్తుల దాసు , కాలకుంట్ల శివ, జొన్నగంటి దేవయ్య, యాట బాలరాజు, రాపోలు పద్మ, చెరుకు లక్ష్మమ్మ, శ్రీనివాస్ రెడ్డి, యాట ముత్యాలు, పబ్బతి పుల్లయ్య, తూర్పు నూరి మల్లేశం, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, అంజయ్య, ఈ.కృష్ణ తదితరులు పాల్గొనడం జరిగింది.



## కల్లూరు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో అమృత్ 2.0 సర్వే

**కల్లూరు ఆగస్టు 02(జనంసాక్షి)**

కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో కేంద్ర ప్రభుత్వ అమృత్ 2.0 పథకం సర్వే పనులు వేగంగా జరుగుతున్నాయి. ఆదివారం సెలవు దినం అయినా మున్సిపాలిటీసిబ్బంది ఇంటింటికి వెళ్లి సర్వే చేస్తున్నారు. ఈ సందర్భంగా ప్రజల నుండినీటి కుళాయిలు, డ్రైనేజీ, ఇతర సౌకర్యాలపై సమాచారం సేకరిస్తున్నారు.అమృత్ 2.0 కేంద్ర ప్రభుత్వ పథకంయొక్కముఖ్య ఉద్దేశ్యం 100% నీటి కుళాయి కనెక్షన్లు ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరుడ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల– మురుగునీటిశుద్ధి,పునర్వినియోగంపట్టణాల అభివృద్ధి పార్కులు, పచ్చదనం, నీటి వనరుల పరిరక్షణ తదితర అంశాలకు సంబంధించి సర్వే ద్వారా కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న వసతులు, అవసరాలను గుర్తించి నిధులు మంజూరు చేస్తారు. ప్రజలు సిబ్బందికి సహకరించాలని మున్సిపల్ అధికారులు కోరారు.

## రాయపాడు గ్రామపంచాయతీ టాక్టర్ డ్రైవర్ కార్మికుడు మృతి

### పిడ్స్ ల వల్ల స్పృహ కోల్పోయి కిన్నెరసాని వాగులో మూడు రోజుల క్రితం మృతి చెందిన దుర్ఘటన



**ఆళ్లపల్లి ఆగస్టు 2( జనం సాక్షి)**

మండల పరిధిలోని రాయపాడు గ్రామపంచాయతీ టాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తున్న కార్మికుడు తుమ్మ రాంబాబు వయసు (33) పిట్స్ కారణంగా మృతి చెందిన సంఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. శనివారం పంచాయతీ విధులు నిర్వహిస్తూనే కిన్నెరసాని వాగు వైపు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు గతంలో తుమ్మ రాంబాబుకి మూర్ఛ రోగం ఉన్నట్లు నాలుగుసార్లు పెడుసులు వచ్చాయని స్థానికులు తెలిపారు. తుమ్మ రాంబాబు కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెంది గాలింపు చేపట్టగా కిన్నెరసాని వాగులో రాంబాబు మృతదేహాన్ని చూసినా స్నానికులు బిట్స్ వచ్చి మృతి చెందినట్లు అనుమానిస్తున్నారు రాంబాబు కుటుంబ సభ్యులు గుండెలు బాదుకుంటూ కన్నీటి శోక సముద్రంలో విలపించారు. ప్రభుత్వం మమ్ములను ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు మృతుడికి భార్య ఒక కుమారుడు కుమార్తె ఉన్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఖమ్మం జిల్లా 17వ మహాసభలను జయప్రదం చేయండి



**కల్లూరు ఆగస్టు 02 (జనంసాక్షి)**

ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా 17వ మహాసభలు ఆగస్టు 23 ,24 తేదీలలో సత్తుపల్లి లో జరగనున్నాయని కార్మికులు అధిక సంఖ్యలో హాజరై మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు కార్మికులకు పిలుపునిచ్చారు. ఆదివారం కల్లూరు లో జరిగిన మున్సిపల్ కార్మికుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సత్తుపల్లి ప్రాంతంలో తొలిసారి జిల్లా మహాసభలు జరగనున్నాయని తెలిపారు. కార్మికులకు రావలసిన కనీస వేతనాలు, హక్కులను రాబట్టటానికి ఏఐటీయూసీ అనునిత్యం పోరాడుతుందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 హక్కుల చట్టాలలో 40 ఏఐటీయూసీ పోరాటం ద్వారానే వచ్చాయన్న విషయాన్ని కార్మికులు మరవకూడదన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ ఢ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ కల్లూరు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఊ డల కృష్ణ, షేక్ వజీర్ మియా, నల్లగట్ల చిన్న, చింతపల్లి శ్రీను, అంజలి, కృష్ణవేణి, పలువురు కార్మికులుతదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళకు తీవ్రగాయాలు

**టేకులపల్లి,ఆగస్టు 2(జనంసాక్షి):**



రోడ్డు ప్రమాదంలో ఓ మహిళకు తలకు తీవ్ర గాయమైన సంఘటన ఆదివారం మండలంలోని ముత్యాలంపాడు లో జరిగింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. రాంపురం తండ నుండి భర్మావత్ సర్వన్ అతని భార్య జానకి మోటార్ సైకిల్ పై సుజాత నగర్ వెళ్తున్న క్రమంలో ముత్యాలంపాడు గ్రామ సమీపంలో గల స్పీడ్ బ్రేకర్ దగ్గర బైక్ వెనకాల కూర్చున్న జానకి కింద పడిపోయింది. దీంతో జానకికి తల వెనుక భాగంలో తీవ్రంగా గాయమై రక్తస్రావం అయింది. 108 టేకులపల్లి అంబులెన్స్ కి సమాచారం అందించడంతో హుటాహుటిన 108 వాహనం చేరుకుని వెంటనే ఈఎంటి రాధా, పైలెట్ వెంకట రామారావు ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్య చికిత్స కోసం కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు.



## పదోన్నతి పై బదిలీ అయిన ఎలక్ట్రికల్ ఇంజనీర్ నాగ శేషు కి ఘన సత్కారం

**టేకులపల్లి, ఆగస్టు 2(జనంసాక్షి):**

కోయగూడెం ఓపెన్ కాస్ట్ లో ఎలక్ట్రికల్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న నాగ శేషుకి సెంట్రల్ గవర్నమెంట్ కంపెనీ (నైవేలి లిగ్నైట్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్) లో పదోన్నతిపై బదిలీ అయి వెళ్తున్న సందర్భంగా కోయగూడెం ఓసి లో ఆదివారం స్నేహితుల దినోత్సవం సందర్భంగా సింగరేణి సిబ్బంది దుశ్యాలవాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఇంజనీర్ చెన్నయ్య మాట్లాడుతూ నాగ శేషు కష్టానికి తగిన ప్రతిఫలం దక్కడం ఎంతో సంతోష కరంమని, నైవేలి కంపెనీలో ఇంజనీర్ గా రావడం ఆశ మసి కాదని,భవిష్యత్తులో మీరు మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అభినంద నలు తెలిపారు.అనంతరం స్నేహితుల దినోత్సవ సందర్భంగా నాగ శేషుకి తోటి ఇంజనీర్ అశోక్ పి ఈ చిన్నయ్య, సింగరేణి సిబ్బంది కంకణం కట్టి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చిన్నయ్య ఇంజనీర్లు అశోక్,రాము,ఎలక్ట్రికల్ ఫోర్ మెన్లు భూక్య నాగేశ్వరరావు, రమణ, సత్యనారాయ ణ,కొంగర వెంకటేశ్వర్లు, బాసు,సూడుగు నరసింహ రెడ్డి, నాగేశ్వరరావు, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులను నిలువునా మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

## ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన యువకుడిని పరామర్శించిన పువ్వాడ అజయ్



**ఖమ్మం కార్పొరేషన్, ఆగస్టు 2 ( జనం సాక్షి )**

అలవికాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి తదితర హామీలను అమలు చేయకుండా నిరుద్యోగులను తీవ్ర నిరాశకు గురిచేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తీవ్రంగా విమర్శించారు.ప్రభుత్వ నిర్లక్ష్యంతో మనస్తాపానికి గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన యువకుడు వేణు ను ఆస్పత్రిలో పరామర్శించిన ఆయన, బాధితుడి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యువకుడి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.అనంతరం మాట్లాడుతూ, నిరుద్యోగుల ఆశలను వమ్ము చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం వారి జీవితాలతో చెలగాటమాడుతోందని విమర్శించారు. నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, వారి న్యాయమైన హక్కుల సాధన కోసం పోరాటం కొనసాగిస్తామని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు.



# సమాజానికి అద్దం పట్టే కలం - విలేకరి సెనగ మల్లేష్‌కు ఘన సన్మానం

**బూర్గంపహాడ్ ఆగస్టు 02 (జనంసాక్షి)**



సమాజంలో జరుగుతున్న నేరాలు, సామాజిక సమస్యలు, కుటుంబ విలువలు, యువత భవిష్యత్తు, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, మహిళల భద్రత, ప్రజల హక్కులు, బాధ్యతలు వంటి కీలక అంశాలపై చైతన్యవంతమైన కథనాలు, విశ్లేషణాత్మక వ్యాసాలు రాస్తూ ప్రజల్లో అవగాహన పెంపొందిస్తున్న ప్రముఖ విలేకరి సెనగ మల్లేష్‌కు ఆదివారం బూర్గంపహాడ్ లో ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ, సెనగ మల్లేష్ తన జర్నలిజాన్ని కేవలం వార్తలకే పరిమితం చేయకుండా, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ సమాజంలో సానుకూల మార్పుకు కృషి చేస్తున్నారని కొనియాడారు. ముఖ్యంగా మాదకద్రవ్యాల నిర్మూలన, మహిళల భద్రత, కుటుంబ విలువల పరిరక్షణ, యువత బాధ్యత, గ్రామీణ సమస్యలు వంటి అంశాలపై ఆయన రాసే కథనాలు ప్రజల్లో చైతన్యం కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా, సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొంటూ అవసరమైన వారికి అండగా నిలుస్తున్నారని తెలిపారు. నిజాయితీ, నిబద్ధత, సేవాభావంతో జర్నలిజాన్ని కొనసాగిస్తూ ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకున్న ఆయన మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా సెనగ మల్లేష్‌ను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. కేవీ మాట్లాడుతూ, సమాజానికి మేలు చేసే వార్తలే నిజమైన జర్నలిజానికి నిదర్శనమని అన్నారు. ప్రజా సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువస్తూ సమాజంలో చైతన్యం కలిగించే విధంగా సెనగ మల్లేష్ చేస్తున్న సేవ అభినందనీయమని పేర్కొన్నారు. చేయూత ట్రస్ట్ చైర్మన్ క్రైపు లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ, సమాజ సేవకు కలం కూడా శక్తివంతమైన ఆయుధమని అన్నారు. చేయూత ట్రస్ట్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందిస్తూ ప్రజలకు ఉపయోగపడే సమాచారాన్ని అందిస్తున్న సెనగ మల్లేష్ సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. ఆదర్శ రైతు నర్సిరెడ్డి మాట్లాడుతూ, రైతుల సమస్యలు, గ్రామీణ ప్రజల కష్టాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో సెనగ మల్లేష్ పాత్ర విశేషమని తెలిపారు. ప్రజల పక్షాన నిలిచే జర్నలిస్టులు సమాజానికి ఎంతో అవసరమని అన్నారు. మెండి భాస్కర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యలపై రాజీపడకుండా నిజాయితీతో వార్తలు రాస్తూ ప్రజల్లో విశ్వాసాన్ని సంపాదించుకున్న వ్యక్తి సెనగ మల్లేష్ అని పేర్కొన్నారు. యువతకు స్ఫూర్తినిచ్చే కథనాలు ఆయన ప్రత్యేకత అని అన్నారు. సన్మానానికి స్పందించిన సెనగ మల్లేష్, ఈ గుర్తింపు తనపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులోనూ ప్రజల గొంతుకగా నిలిచి సమాజ హితం కోసం నిరంతరం కలం పట్టి సేవ చేస్తానని తెలిపారు. తనను ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చేయూత ట్రస్ట్ సభ్యులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటికను పరిరక్షించాలని మంత్రి పొంగులేటికి వినతి



**ఖమ్మం కార్పొరేషన్,ఆగస్టు 02 ( జనం సాక్షి)**
ఖమ్మంలో సుమారు 150 సంవత్సరాల నుండి నగరం నడిబొడ్డున ఉన్న దాడి లంబాడీల స్మశాన వాటికను పరిరక్షించాలని దాడి లంబాడీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి దుంగ్రోతు శేఖర్ కోరారు. దాడి లంబాడీల స్మశాన వాటిక ఉన్న ప్రాంతంలో మున్నేరు వాగు రిటర్నింగ్ వాల్ నిర్మించడానికి ప్రభుత్వ అధికారులు సర్వే చేస్తున్నారని. ప్రజా ప్రయోజనాల కోసం నిర్మాణం చేపట్టే రిటర్నింగ్ వాల్ కు వ్యతిరేకం కాదని అదే ప్రదేశంలో ఉన్న దాడి లంబాడీల స్మశాన వాటికను పరిరక్షించాలని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి దాడి లంబాడీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం దాడి లంబాడి హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి శేఖర్ నాయక్ మాట్లాడుతూ. ఖమ్మం నగరంలో మున్నేరు రిటర్నింగ్ వాల్ నిర్మాణం కోసం సర్వే చేస్తున్న ప్రాంతాన్ని దాడి సమాజ యువకులు, విద్యార్థులు, మేధావులు, మహిళలు, అందరు కలిసి వెళ్లి పరిశీలించడం జరిగిందని. తమ పూర్వీకుల స్మశాన వాటిక ఈ విధంగా కూల్చివేస్తే రాబోయే తరానికి మేంఏం జవాబు ఇస్తామని సంబంధిత అధికారులకు దాడి లంబాడి హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఎవరు కూడా పట్టించుకునే నాధుడు లేడని, పట్టు వదలని విక్రమార్కుల దాడి లంబాడి యువకుల సైన్యం వెనకడుగు వెయ్యకుండా జిల్లా కలెక్టర్ కి, ఆర్డిఓకి, ఎంఆర్ఓకి, సంబంధిత అధికారులకు పలుమార్లు విజ్ఞప్తి చేశామన్నారు. అధికారులు హామీ ఇచ్చిన తర్వాత కూడా ముగ్గురు జిల్లా కలెక్టర్లు బదిలీ కావడం జరిగిందని తెలిపారు. ముగ్గురు సంబంధిత మండల ఎమ్మార్వోలు తహసీల్దారులు బదిలీ అయినా ఉద్యమం ఆగలేదని ఏ అధికారి రాజకీయ నాయకులు పట్టించుకోకపోవడంతో దాడి లంబాడి హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిషోర్ నాయక్ జాతీయ ఎస్టీ కమిషన్ ఆశ్రయించడంతో జాతీయ ఎస్టీ కమిషన్ సంబంధిత అధికారులకు నోటీసులు జారీ చేయడంతో హుటాహుటిన పని ఆపేసి పట్టణంలోనే వేరే దగ్గర భూమి కేటాయిస్తామని ఎస్టీ కమిషన్ కు సమర్పించిన నివేదికలో తెలపనైనదన్నారు. కానీ ఖమ్మం పట్టణంలో ఉన్న రాజకీయ నాయకుల వల్ల ఆ భూమి కేటాయించడంలో జాప్యం జరిగింది. కొంత భాగము స్మశాన వాటిక పోయిన తర్వాత ఇప్పుడు జిల్లా అధికారులు వేరే దగ్గర ఖమ్మం పోలేపల్లి రెవెన్యూ విలేజ్ యందు సర్వే నంబర్ విస్తీర్ణము విస్తీర్ణము ఎకరాల భూమి దాడి లంబాడీల స్మశాన వాటిక కొరకై రెండు ఎకరాల పైన భూమి కేటాయించి సర్వే చేసి హద్దులు కూడా చేయించారని తెలిపారు. స్మశాన వాటిక భూమి కేటాయింపు కోసం ఉద్యమంలో మాకు వెన్నంటు ఉండి వారి అపారమైన సూచనలు, సలహాలు ఇచ్చిన దాడి లంబాడి హక్కుల సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు రుడావత్ రఘు నాయక్ కి మరియు స్మశాన వాటిక భూమి కేటాయించడంలో సహకరించిన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మాత్యులు పొంగిలేటి నివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. డాడీ లంబాడీల స్మశాన వాటికకు కేటాయించి భూమికి స్మశాన వాటిక అభివృద్ధికి చుట్టూ ప్రహరీ గోడ మరియు విద్యుత్ మరియు నీటి వసతి కల్పించాలని దానికై బడ్జెట్లో (నిధులు) కేటాయించాలని వినతి పత్రంలో కోరనైందని తెలియజేశారు. అందుకు మంత్రి పొంగులేటి స్పందించి తక్షణమే మున్సిపల్ కమిషనర్ కి ఆదేశించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాడీ లంబాడి హక్కుల సాధన సమితి ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు జిల్లా అధ్యక్షులు దేవత్ కాళిదాస్. రత్నావత్ దినేష్ కుమార్. రత్నావత్ ఉపేందర్. డోన్మాన్ వెంకట్రావు. డుంగ్రోత్. మణికంఠ. సహాయ కార్యదర్శి. దేవత్ ప్రసాద్. డుంగురోతు. విక్కీ. రత్నావత్. సంతోష్ కుమార్. డోన్ వన్ దుర్గ. దేవత్ విజయ్. డుంగ్రోత్ దాసు. డోన్మాన్ వినయ్. డుంగ్రోత్ వీరబాబు. ఆర్. జయ. . డోన్ వన్ టోపీ శీను. జె. శేఖర్. దేవత్ అంకుష్. డోంగ్రోత్ జాను. డోన్ వన్ శీను. డోంగ్రోత్ బొచ్చు శీను.. డొంగురోతు రాంబాబు. తాజ్మత్ వెంకట్. రత్నావత్ వెంకన్న. డోంగ్రోత్ నాగరాజు. రత్నావత్ బాబు. దేవత రవికుమార్. వికలాంగుల జిల్లా నాయకులు. డోన్మాన్ నాగరాజు. డోంగ్రోత్. తొండ సాయి వెంకట్. డోన్మాన్. బొక్కో జయరాం.. డోన్మాన్ గణేష్. డొంగురోతు. సుశీల్. డోంగ్రోట్. శ్యామ తదితరులు పాల్గొన్నారు.



## భద్రాద్రి రామయ్యకు రాతి, వెండి గిన్నెలు అందజేత

○ దేవస్థానం నిత్యన్నదానంకు రూ.లక్ష విరాళం

○ స్వామి వారిని దర్శించుకున్న ఎంపీ పోరిక బలరాంనాయక్

**భద్రాచలం ఆగస్టు 02 (జనంసాక్షి)**



ఆభద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంకు ఏపీలోని మంత్రాలయంకు చెందిన రవీందర్-సంధ్యారాణిలు, నిఖిల్ కంపెనీ, విరాజ్ మార్కెటింగ్ సంస్థ వారు కలిసి ఆలయంలో ప్రసాదాల తయారీకి వెండి, రాతి గిన్నెలను అందజేశశారు. అలాగే హైదరాబాద్‌కు చెందిన శ్రీనివాసరావు- పద్మప్రియ దంపతులు దేవస్థానం నిత్యన్నదాన పథకంకు రూ.లక్ష విరాళం అందజేశారు. అదేవిధంగా స్వామి వారిని ఆదివారం మహబూబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ మర్యాదలతో దేవస్థానం అధికారులు స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఆలయంలో జరిగిన ప్రత్యక పూజల్లో పాల్గొన్నారు. అలాగే వైదిక సిబ్బంది వేద ఆశీర్వచనం అందించడంతో పాటు తీర్ధ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

### గిరిజన రైతుల సమస్యలను వ్యవసాయ

## కమిషన్ పరిష్కరించాలి

### రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డికి వినతి



**భద్రాచలం ఆగస్టు 02 (జనంసాక్షి)**
రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర వ్యవసాయ కమిషన్ కృషి చేయాలని ఆదివాసి అడ్వకేట్స్ అసోసియేషన్, ఆదివాసి సంఘాల నాయకులు కోరారు. హైదరాబాద్‌లో ఆదివాసీ అడ్వకేట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ కమిషనర్ కోదండరెడ్డి, సభ్యులను వారు కలిసారు. ఈ సందర్భంగా ఏజెన్సీ ప్రాంతంలోని పట్టాదారు పాస్ పుస్తకాలు, పోడు పట్టాలు కలిగిన రైతులకు బ్యాంకు రుణాలు చెల్లించాలని కోరారు. అలాగే గిరిజన రైతులు వ్యవసాయం లో అభివృద్ధి చెందేలా ప్రత్యేక కృషి చెయ్యాలని, ఏజెన్సీ ప్రాంతంలో పురుగు మందులు మరియు విత్తనాల పేరుతో అక్రమ వ్యాపారాన్ని అరికట్టాలని కోరారు. జీవో నెం.70ని రద్దు చేసి న్యాయపరమైన అంశాలపై శిక్షణ పొందిన న్యాయమూర్తిని నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ న్యాయవాది, నాయకులు పాయం రవిరమ్మ, ఆరెం పాపారావు, వాసం ఆనంద్ కుమార్, బట్టు వెంకటేశ్వర్లు, రాష్ట్ర అధ్యక్షులు గొంది వెంకట రమణ, నాయకులు మెట్ల పాపయ్య, రాంబాబు, బోదే బోయిన రామలింగయ్య పాల్గొన్నారు.



## గ్రంథాలయం, వంజాకు లా ఫర్మ్ ప్రారంభం

**ఖమ్మం కార్పొరేషన్, ఆగస్టు 2 ( జనం సాక్షి )**
ఖమ్మం నగరం 25వ డివిజన్ రిక్కా బజార్ సెంటర్ వద్ద అమరజీవి వంజాకు వెంకటేశ్వర్లు స్మారక గ్రంథాలయం మరియు వంజాకు లా ఫర్మ్ ను రిటైర్డ్ హైకోర్టు జడ్జి జస్టిస్ బి. చంద్రకుమార్ ప్రారంభించారు . వారు ప్రసంగిస్తూ రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక హక్కులు కొరకు న్యాయవాదులు పోరాడాలని కోరారు. పేద ప్రజలకు జరుగుతున్న అన్యాయాలపై న్యాయపోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వ అధికారులకు దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు విఠల్ ప్రసంగిస్తూ వంజాకు వారి కుటుంబం ఈ ప్రాంతంలో 3తరాల వారు నిస్వార్ధంగా పేద ప్రజల అభ్యున్నతికి పాటుపడుతున్నారని కొనియాడారు. లా ఫర్మ్ నిర్వహిస్తున్న వంజాకు లక్ష్మీనారాయణ రావు, సతీష్ కుమార్ అడ్వకేట్స్ కు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని సి.పి.ఎం 25వ డివిజన్ రిక్కా బజార్ కార్యదర్శులు నాగిశెట్టి యాదగిరి, గట్టు గిరి, చల్ల భాగ్యశ్రీ తదితరులు హాజరైనారు కార్యక్రమాన్ని నాగిశెట్టి యాదగిరి, గట్టు గిరి, చల్ల భాగ్యశ్రీ తదితరులు హాజరైనారు.

### రీ సీతారామ ఛాంబర్ ఆఫ్ కామర్స్

## సర్వసభ్య సమావేశం విజయవంతం

○ త్వరలో ఎన్నికల కమిటీ నియామకం ○ఛాంబర్ ప్రధాన కార్యదర్శి చారుగుళ్ల శ్రీనివాస్

**భద్రాచలం ఆగస్టు 02 (జనంసాక్షి)**
భద్రాచలం పట్టణంలోని శ్రీ వాసవి ఆర్య వైశ్య కళ్యాణ మండపంలో ఆదివారం శ్రీ సీతారామ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సర్వసభ్య సమావేశం ఘనంగా నిర్వహించారు. వర్తక, వ్యాపార ప్రముఖుల సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో ఛాంబర్ భవిష్యత్ కార్యాచరణ, సభ్యత్వ నమోదు, రానున్న ఎన్నికల నిర్వహణపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఛాంబర్ ప్రధాన కార్యదర్శి చారుగుళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఈ నెల 31వ తేదీ వరకు సభ్యత్వ నమోదుకు గడువు నిర్ణయించినట్లు తెలిపారు. వ్యాపారులు అందరూ నిర్ణీత గడువులోగా సభ్యత్వాన్ని నమోదు చేసుకోవాలని కోరారు. త్వరలో కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించి ఎన్నికల అధికారిని నియమిస్తామని, అనంతరం ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించి ఎన్నికల ప్రక్రియను ప్రారంభిస్తామని వెల్లడించారు.సమావేశానికి ఛాంబర్ అధ్యక్షుడు చారుగుండ్ల దేవి ప్రసాద్ అధ్యక్షత వహించారు. కోశాధికారి బచ్చు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు చెరుకూరి మల్లికార్జున్ రావు, సహాయ కార్యదర్శి కురిచేటి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు ఎస్.కె. సలీమ్, పద్మనాభుని రవి,




ఎక్స్-ఆఫిషియో సభ్యుడు పరిమి సోమశేఖర్ తమ అభిప్రాయాలు, సూచనలు వెల్లడించారు.
అలాగే యశోద రామచంద్రరావు, తాండ్ర వెంకటరమణారావు, చల్లగుళ్ల నాగేశ్వరరావు, ఇజ్జాడ బాబ్జీరావు, వాకచర్ల లక్ష్మీనారాయణ, దోసపాటి రాములతో పాటు వివిధ వ్యాపార సంఘాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారులు, అధిక సంఖ్యలో వర్తకులు, వ్యాపారులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు. సమావేశంలో ఛాంబర్ బలోపేతానికి సభ్యులంతా సమిష్టిగా కృషి చేయాలని నిర్ణయించారు.



### భక్తిశ్రద్ధలతో జానకీపురంలో

## శ్రీ సత్తెమ్మ తల్లి ఆషాఢ బోనాలు

### 200 మంది మహిళల పాల్గొని గ్రామ శ్రేయస్సు కోసం ప్రత్యేక పూజలు

**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 2 (జనంసాక్షి)**

అన్నపురెడ్డిపల్లి మండలంలోని జానకీపురం గ్రామంలో శ్రీ సత్తెమ్మ తల్లి ఆషాఢ బోనాల ఉత్సవాలు ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన సుమారు 200 మంది మహిళలు సంప్రదాయ వస్త్ర ధారణలో బోనాలు ఎత్తుకొని అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, పాడిపంటల సమృద్ధితో వర్ధిల్లాలని కోరుకుంటూ భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. భక్తి భావంతో బోనాలు సమర్పించిన మహిళలు అమ్మవారి కరుణాకటాక్షాలు గ్రామంపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తుల రద్దీతో కళకళలాడగా, "జై సత్తెమ్మ తల్లి" నామస్మరణలతో మార్మోగింది. ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన బోనాల వేడుకలు గ్రామంలో ఉత్సాహభరితమైన వాతావరణాన్ని నెలకొల్పాయి. గ్రామ పెద్దలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.

### మల్లెలమడుగులో ఘనంగా బాల (గ్రామ)సభ

**అశ్వాపురం ఆగస్టు 2 (జనంసాక్షి):**



మల్లెలమడుగు గ్రామపంచాయతీలో సర్పంచ్ మచ్చా నరసింహారావు అధ్యక్షతన బాల (గ్రామ)సభ ఘనంగా నిర్వహించారు. 6 నుంచి 18 సంవత్సరాల వయస్సు గల పిల్లలతో చేతులెత్తే విధానంలో ఎన్నిక నిర్వహించి, అధ్యక్షురాలిగా దండి నందు శ్రీ లాస్య, కార్యదర్శిగా చల్ల వెంకటలక్ష్మిని ఎన్నుకున్నారు. అనంతరం పాఠశాలలు, గ్రామంలో పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి పలు తీర్మానాలు చేశారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు బాలసభలను నిరంతరం నిర్వహిస్తామని సర్పంచ్ తెలిపారు. అలాగే రేపు జరిగే మహిళా సభకు మహిళలందరూ అధిక సంఖ్యలో హాజరై తమ సమస్యలను సభ దృష్టికి తీసుకురావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గాదిద మహేష్, వార్డు సభ్యులు కత్తం జోనకేత్రి, దండి రాములు, పంచాయతీ కార్యదర్శి జ్యోతి రెడ్డి, బాలసభ అధ్యక్షురాలు దండి నందు శ్రీ లాస్య, కార్యదర్శి చల్ల వెంకటలక్ష్మి, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.





## గోదావరి ముంపు ప్రాంతాల్లో తక్షణ పారిశుధ్య పనులు, రోడ్ల మరమ్మతులు

### ○ పర్యవేక్షించిన ఉపసర్పంచ్ గుండె వెంకన్న

**బూర్గంపహాడ్ ఆగస్టు 02 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గోదావరి వరద ప్రభావిత ప్రాంతాల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టారు. వరద నీరు తగ్గిన అనంతరం రహదారులపై పేరుకుపోయిన చెత్తను తొలగించి పారిశుధ్య పనులు నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంలోని కొల్లు చెరువు సమీపం, యాదవ్ బజార్, రజక బజార్ ప్రాంతాల్లో వరద ఉధృతికి దెబ్బతిన్న రహదారులకు మరమ్మతు పనులను ఆదివారం తెల్లవారుజాము నుంచే ప్రారంభించారు. ఈ పనులను గ్రామ ఉపసర్పంచ్ గుండె వెంకన్న పర్యవేక్షించారు. అలాగే ఆర్అండ్‌బీ ప్రధాన రహదారి పక్క భాగం కోతకు గురైన విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు ఉపసర్పంచ్ గుండె వెంకన్న తెలిపారు. సమస్య పరిష్కారానికి అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని కోరినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు ఆరిఫ్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### రేగా కాంతారావును పార్టీ నుంచి సస్పెండ్ చేయాలి

**యూత్ కాంగ్రెస్ నేత నరేష్ కుమార్**

**అశ్వాపురం ఆగస్టు 2 (జనంసాక్షి):**




మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుపై నమోదైన లైంగిక వేధింపుల కేసు నేపథ్యంలో ఆయనను బీఆర్ఎస్ పార్టీ నుంచి వెంటనే సస్పెండ్ చేయాలని యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గొల్లపల్లి నరేష్ కుమార్ డిమాండ్ చేశారు. గతంలో వివిధ ఆరోపణలపై పార్టీ నాయకత్వం ఇతర నేతలపై తీసుకున్న క్రమశిక్షణ చర్యల మాదిరిగానే రేగా విషయంలోనూ సమాన ప్రమాణాలు అమలు చేయాలని కోరారు. మహిళల గౌరవం, భద్రత విషయంలో ద్వంద్వ వైఖరి తగదని, నిష్పాక్షిక విచారణ జరిపి పార్టీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. వెంటనే స్పందించకపోతే మహిళలు, యూత్ కాంగ్రెస్, ఎస్సీ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

### రేగా కాంతారావును పార్టీ నుంచి సస్పెండ్ చేయాలి

**మిట్టగూడెం సర్పంచ్ జిమ్మా రూనీస్**

**అశ్వాపురం ఆగస్టు 2 (జనంసాక్షి):**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుపై నమోదైన లైంగిక వేధింపుల కేసు నేపథ్యంలో ఆయనను బీఆర్ఎస్ పార్టీ నుంచి వెంటనే సస్పెండ్ చేయాలని మిట్టగూడెం సర్పంచ్ జిమ్మా రూనీస్ డిమాండ్ చేశారు. మహిళల గౌరవం, భద్రతకు సంబంధించిన అంశాల్లో ద్వంద్వ వైఖరి తగదని, గతంలో ఇలాంటి ఆరోపణలు ఎదుర్కొన్న నాయకులపై తీసుకున్న చర్యల మాదిరిగానే రేగా కాంతారావు విషయంలోనూ క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. వెంటనే స్పందించకపోతే మండల వ్యాప్తంగా మహిళలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

### రేగా కాంతారావుపై చట్టప్రకారం

## కఠిన చర్యలు తీసుకోవాలి

### చింతిర్యాల సర్పంచ్ ఉషారాణి

**అశ్వాపురం ఆగస్టు 2 (జనంసాక్షి):**



మహిళపై లైంగిక దాడి ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుపై నిష్పాక్షిక విచారణ జరిపి, ఆరోపణలు రుజువైతే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని చింతిర్యాల సర్పంచ్ ఏనిక ఉషారాణి డిమాండ్ చేశారు. మహిళల భద్రత, గౌరవం విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, బాధిత మహిళకు పూర్తి రక్షణ, న్యాయం కల్పించాలని కోరారు. అలాగే, ఈ ఆరోపణల నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యేకు బహిరంగ మద్దతు ఇవ్వడం మహిళలకు తప్పుడు సందేశం పంపే ప్రమాదం ఉందని పేర్కొంటూ, వ్యక్తిగత చర్యలకు మొత్తం గిరిజన సమాజాన్ని బాధ్యులుగా చూడకూడదని స్పష్టం చేశారు.

## అంబరాన్నంటిన ఆషాడం బోనాలు

### పూజలో పాల్గొన్న దీపక్ చౌదరి

**ఖమ్మం కార్పొరేషన్, ఆగస్టు 2 ( జనం సాక్షి )**

ఖమ్మం నగరంలో 3 టౌన్ ప్రాంతంలో 30 వ డివిజన్లో పెద్దమ్మ తల్లి బోనాలు అంగరంగ వైభవంగా జరిగాయి.. స్థానిక పంపింగ్ వెల్ రోడ్డు, రంగనాయకుల గుట్ట, గాంధీనగర్, 3 టౌన్ ప్రాంతవాసులు అందరూ అమ్మవారికి బోనాలు సమర్పించి వారి మొక్కులు చెల్లించుకున్నారు.. ఇట్టి కార్యక్రమం శివశక్తుల కోలాటం, డప్పుల చప్పుళ్ళు , డీజే సౌండ్ లతో, మేకపోతులు, కోళ్ల మొక్కులతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఖమ్మం అర్బన్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు దీపక్ చౌదరి కి ఆలయ అర్చకులు వేదమంత్రాలతో పూజలు నిర్వహించారు.. ఇట్టి సందర్భంగా దీపక్ చౌదరి మాట్లాడుతూ ఇక్కడికి వచ్చి పెద్దమ్మతల్లి దీవెనలు తీసుకోవడం చాలా సంతోషంగా ఉంది ఇంత పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ నిర్వాహకులకు అభినందనలు తెలియజేస్తూ మరియు ఇక్కడ వచ్చిన ప్రజానీకానికి ముఖ్యంగా బోనాలు సమర్పించిన మహిళలకు వారి వారి కుటుంబాలకు మంచి జరగాలని కోరుకుంటూ ఆ పెద్దమ్మ తల్లి దీవెనలు అందరికీ ఉండాలని కోరుతున్నా.



# కొత్తగూడెంలో వైభవంగా శ్రీ మహంకాళి అమ్మవారి బోనాల జాతర..

### ○ విశేషంగా చండీ హోమం, బోనం ఎత్తిన మహిళలు.. ○ అమ్మ వారిని దర్శించుకున్న భక్తులు..



**కొత్తగూడెం జనం సాక్షి 2 ఆగస్టు**

కొత్తగూడెం కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ మహంకాళి అమ్మవారి దేవస్థానంలో ఆషాఢ మాసంను పురస్కరించుకుని బోనాల జాతరను వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకకు స్థానిక భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఆలయ ప్రాంగణం అంతా భక్తిశ్రద్ధలతో కళకళలాడింది. మహిళలు ఎంతో భక్తితో తమ శిరసుపై బోనాలు ధరించి, మంగళవాయిద్యాల నడుమ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అనంతరం అమ్మవారికి అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. డప్పు వాయిద్యాలు, శివసత్తుల పూనకాలు, కోలాహలం మధ్య జాతర కన్నులపండువగా సాగింది. ఈ పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకుని శ్రీ మహంకాళి అమ్మవారికి అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారి కృపకోసం ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా చండీ హోమం నిర్వహించి, శాస్త్రోక్తంగా పూర్ణాహుతి సమర్పించారు. హోమాంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయించుకున్నారు.



ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# మాజీ ఎంపీ నామ సుడిగాలి పర్యటన

**ఖమ్మం కార్పొరేషన్, ఆగస్టు 2 (జనంసాక్షి)**

ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ గ్రానైట్ వ్యాపారి బుగ్గవీటి శ్రీధర్ తండ్రి, ప్రముఖ వైద్యులు డా. బుగ్గవీటి సమత మామయ్య, రిటైర్డ్ ఇంజనీర్ బుగ్గవీటి కోటేశ్వరరావు ఇటీవల పరమపదించిన నేపథ్యంలో బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఆదివారం ఖమ్మం నగరంలోని వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కోటేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన నామ, అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు వియ్యంకుడు, తెలుగుదేశం పార్టీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డా. వాసిరెడ్డి రామనాథం, డా. గౌతమ్, కుటుంబ సభ్యులు, నాయకులు కనకమేడల సత్యనారాయణ, మోరంపూడి ప్రసాద్‌రావు, వాకదాని కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అటుపై చింతకాని మండలం కోమట్లగూడెం గ్రామ మాజీ సర్పంచ్ వేముల నర్సయ్య అనారోగ్యంతో ఖమ్మం నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని, ఖమ్మం మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజుతో కలిసి ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. నర్సయ్య ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్న నామ, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. తదుపరి బీఆర్ఎస్ జిల్లా నాయకులు, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు ఇటీవల అనారోగ్యం నుంచి కోలుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకొని ఆయన నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, ఆయన త్వరగా పూర్తిగా కోలుకుని ప్రజా, సామాజిక కార్యక్రమాల్లో మళ్లీ చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. అనంతరం వైరా మున్సిపాలిటీ 5వ వార్డుకు చెందిన కొణతాలపల్లి సుబ్బారావు నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. పీవీఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మహదేవపురం సర్పంచ్ వాసిరెడ్డి నాగేశ్వరరావు మనవడు పంచకట్టు వేడుకలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తో కలిసి పాల్గొని పావన్ శివచంద్రను ఆశీర్వదించారు. చివరగా ఇటీవల తన మాతృమూర్తిని కోల్పోయిన మాజీ వార్డు కౌన్సిలర్ ధీరావత్ మాధవి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జునరావు, మాజీ మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వరరావు, మాజీ పట్టణ



అధ్యక్షుడు మద్దెల రవి, మాజీ జడ్పీటీసీ సామినేని హరి ప్రసాద్, మాజీ దిశా కమిటీ సభ్యులు బాదావత్ బాలాజీ, బిక్కి కృష్ణప్రసాద్, రావూరి శ్రీనివాసరరావు, పల్లపోతుల వెంకటేశ్వరరావు, రంగిశెట్టి కోటేశ్వరరావు, చిత్తారు నాగేశ్వరరావు, యన్నంశెట్టి అప్పారావు, బొగ్గుల భాస్కర్ రెడ్డి, అరిగే శ్రీనివాసరరావు, మోరంపూడి ప్రసాద్‌రావు, బంకా మల్లయ్య, వంకాయలపాటి లచ్చయ్య, మాదినేని దుర్గాప్రసాద్, వాకదాని కోటేశ్వరరావు, అబ్బూరి రామన్, వనమా చిన్ని, పెరుమాళ్ల కృష్ణమూర్తి, మిట్టపల్లి సత్యంబాబు, తిరుపతి శ్రీను, నూకల వాసు,నూకల ప్రసాద్, వజినేపల్లి చక్రవర్తి, కారేపల్లి రామకృష్ణ, రంగా సింహాద్రి, రాయిడి భద్రయ్య, బాలాజీ, కొమ్మూరి కనకరత్నం, వేముల శివకృష్ణ, గుజ్జర్లపూడి దేవరాజు, యూఎస్‌కే ఖాసిం, వెంకటేశ్వరరావు, గజ్జల కృష్ణమూర్తి, ఖాజా సైదులు, కొణతాలపల్లి సుజిత్, దారా కృష్ణ, కిషోర్, కేశ శ్రీనివాసరావు, నాళ్ల గంగాధర్, ఖాజా ప్రవీణ్ కుమార్, కోదుమూరు రవి, ఏదునూరి శ్రీనివాసరావు, వల్లభి శ్రీనివాసరావు, పగడాల రవి, నంబూరి రామారావు, మాదినేని లక్ష్మణ్, కోడుమూరు మోహన్, ఆకుల రాజు, ఏలూరు నరసింహారావు, అదూరి ప్రేమ్, నార్వనేని నారాయణ, మాలోజి రాజేష్, కొలగాని దేవరాజు, తెల్లాకుల శ్రీనివాసరావు, ముచ్చింతల కృష్ణా, కోలకాని నాగేశ్వరరావు, పాగి నాగార్జున, యంద్రాతి గోపాలరావు, ముదిగొండ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ సౌకర్యం కల్పించాలి

## బుల్లెట్ ట్రైన్‌కు మొదటి అలైన్‌మెంట్‌నే అమలు చేయాలి

**సూర్యాపేట(జనంసాక్షి):**



సూర్యాపేట మీదుగా బుల్లెట్ ట్రైన్ మార్గానికి మొదట ప్రకటించిన అలైన్‌మెంట్‌నే అమలు చేయాలని బుల్లెట్ ట్రైన్ సాధన సమితి అఖిలపక్ష కమిటీ కన్వీనర్ ఆరుట్ల జానకిరెడ్డి డిమాండ్ చేశారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో జమ్మిగడ్డ నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ రావాలని కోరుతూ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుల్లెట్ ట్రైన్ మార్గం సూర్యాపేట మీదుగా వస్తుందని ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న పట్టణ ప్రజలకు మూడో అలైన్‌మెంట్ అన్యాయం చేసే విధంగా ఉందన్నారు.రెండు తెలుగు రాష్ట్రాలకు వారధిగా, ప్రధాన వాణిజ్య కేంద్రంగా ఉన్న సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ మార్గం కల్పిస్తే జిల్లా మరింత వేగంగా అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.దశాబ్దాలుగా రైల్వే సౌకర్యం కోసం ఎదురుచూస్తున్న సూర్యాపేట ప్రజల ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకుని, మొదట ప్రకటించిన అలైన్‌మెంట్‌ను ఎలాంటి మార్పులు లేకుండా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం, దక్షిణ రైల్వే అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో జమ్మిగడ్డ వాకర్స్ క్లబ్ గౌరవ అధ్యక్షులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కమిటీ అధ్యక్షులు మంకెన వీరారెడ్డి, ఉపాధ్యక్షులు దారపునేని శ్రీనివాసరావు, ముదిరెడ్డి వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి సలిగంటి నాగయ్య,కోశాధికారి అంకతి వెంకన్న,సహాయ కార్యదర్శులు జయిదుగు సోమయ్య, రావుల రాంబాబు, పాముల ఉపేందర్, భూక్యా ఉపేందర్, కార్యవర్గ సభ్యులు మొరిశెట్టి శ్రీనివాస్, రణపంగ బద్రి, భూక్యా శ్రీనివాస్, మేరెడ్డి విజయ్, షేక్ ఖదర్, యగ్గడి రాంప్రసాద్, గౌరవ సలహాదారులు శ్రీరామ్ వెంకట్, సూదిరెడ్డి సత్యనారాయణరెడ్డి, మిాడసనమెట్ల ఉదయ్ కుమార్, కంచర్ల గోపాలరెడ్డి, సముద్రాల రాంబాబు, జిడుగు సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## రీ ఆందోల్ మైసమ్మ దేవస్థానం ఈవో వ్యవహార శైలిని ఖండిస్తున్నా

## - దండు మల్కాపురం గ్రామ సర్పంచ్ గిర్కటి నిరంజన్ గౌడ్

**చౌటుప్పల్ (జనంసాక్షి):**



చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం ఆందోల్ మైసమ్మ దేవస్థానంలో బోనాల మహోత్సవం సందర్భంగా ఈవో అధికార పార్టీ నేతలకు ఏజెంట్ గా మారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆ గ్రామ సర్పంచ్ గిర్కటి నిరంజన్ గౌడ్ మండిపడ్డారు. ఆదివారం పత్రిక ప్రకటన ద్వారా వారు తెలియజేస్తూ..శ్రీ ఆందోల్ మైసమ్మ దేవస్థానంలో బోనాల మహోత్సవం సందర్భంగా దేవస్థానం ఈవో కనీసం గ్రామ సర్పంచ్ నైన నన్ను ఆహ్వానించకపోగా, అధికార పార్టీ నేతలకు పెద్దపీట వేస్తూ వారికి ఏజెంటుగా మారారని పేర్కొన్నారు.ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధిగా ఆ దేవస్థానం ఉన్న గ్రామ సర్పంచ్ గా బోనాల మహోత్సవ ఆహ్వాన పత్రికలో కూడా తనకు గౌరవం హోదా కల్పించలేదని విమర్శించారు.ప్రభుత్వ పదవిలో ఉన్న అధికారి, ప్రజాస్వామ్య మర్యాదలను పక్కనబెట్టి, ఎన్నికైన ప్రజాప్రతినిధిని అవమానించేలా వ్యవహరించడం తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. రాజ్యాంగబద్ధమైన బాధ్యతలకు అనుగుణంగా వ్యవహరించాల్సిన ఈవో ఈ రకంగా అధికార పార్టీ నేతలకు తలొగ్గి తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.దేవస్థానంలో బోనాల జాతర సందర్భంగా గ్రామ ప్రజల ఓట్లతో ఎన్నికైన గ్రామ మొదటి పౌరుడు అయిన తనను పూర్తిగా విస్మరించి, ఇతరులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించడం ఆలయ ఈవో ఏ ప్రామాణికాలను అనుసరించి చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వెంటనే సంబంధిత ఉన్నతాధికారులు ఈ వ్యవహారంపై వెంటనే విచారణ జరిపి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ప్రజాస్వామ్య మర్యాదలు, అధికారిక ప్రోటోకాల్‌ను తప్పనిసరిగా అమలు చేసేలా చూడాలని డిమాండ్ చేస్తూ వారికి విజ్ఞప్తి చేశారు.

# 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులను త్వరగా పూర్తి చేయాలి

## ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగదిండ్ల భాస్కర్

## ఆసుపత్రి అభివృద్ధికి తమ ఫౌండేషన్ తరపున పూర్తి సహకారం అందిస్తా

## అక్టోబర్ 1 లోగా పూర్తి చేయకపోతే ధర్నాకు దిగుతాం

**చౌటుప్పల్, ఆగస్టు 2(జనం సాక్షి)**

100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులను త్వరగా పూర్తి చేయాలని ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగదిండ్ల భాస్కర్ అన్నారు.చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో నిర్మాణంలో ఉన్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ శనివారం పరిశీలించారు.ఆసుపత్రి ఆవరణను సందర్శించి భవన నిర్మాణ పురోగతిని, అందుతున్న వైద్య సేవలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ విలేకరులతో మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణం దాదాపు 90 శాతం వరకు పూర్తయి చివరి దశకు చేరుకుందని తెలిపారు. అయితే కాంట్రాక్టర్లకు రావాల్సిన బిల్లులు సకాలంలో విడుదల కాకపోవడంతో మిగిలిన పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత ప్రభుత్వ అధికారులు, జిల్లా యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకుని నిలిచిపోయిన బిల్లులను మంజూరు చేయించి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. జాతీయ రహదారిపై ఉన్న చౌటుప్పల్ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి అందుబాటులోకి వస్తే చౌటుప్పల్‌తో పాటు సంస్థాన్ నారాయణపురం, భూదాన్ పోచంపల్లి, రామన్నపేట, వలిగొండ తదితర పరిసర మండలాల నిరుపేద ప్రజలకు, అత్యవసర బాధితులకు మెరుగైన వైద్యం అందుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ ఆసుపత్రిలో డయాలిసిస్ సేవలు విజయవంతంగా అందుతుండటం శుభపరిణామమని, 100 పడకల ఆసుపత్రి పూర్తిస్థాయిలో ప్రారంభమైతే అన్ని రకాల వైద్య సేవలు స్థానికంగానే అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఆసుపత్రి పనులను వేగవంతం చేయడంలో స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రభుత్వంతో మాట్లాడాలని విజ్ఞప్తి




చేశారు. ఆసుపత్రి అభివృద్ధికి తమ ఫౌండేషన్ తరపున పూర్తి సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. పేద రోగుల అత్యవసర రవాణా కోసం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా అంబులెన్స్‌ను అందజేస్తామని ఆయన హామీ ఇచ్చారు. వచ్చే అక్టోబర్ 1వ తేదీ లోగా 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులన్నింటినీ పూర్తి చేసి, ప్రజా ఉపయోగార్థం ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. పనులు పూర్తి చేయకపోతే ప్రజలతో కలిసి ఆసుపత్రి ఎదుట బైఠాయించి ధర్నా నిర్వహిస్తామని తెలిపారు.

## ఆగస్టు 11న ఆలేరులో ఎమ్మార్పీఎస్ జిల్లా

# సదస్సును విజయవంతం చేయాలి

**దళిత కుటుంబాలకు రూ.12 లక్షల ఆర్థిక సాయం, ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని డిమాండ్**

**మోటకొండూరు, ఆగస్టు 2 (జనం సాక్షి):**



ఈ నెల 11న ఆలేరులో నిర్వహించే ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా సదస్సును విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కూరెళ్ళ రమేష్ మాదిగ పిలుపునిచ్చారు. మోటకొండూరులో జరిగిన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రతి దళిత కుటుంబానికి రూ.12 లక్షల ఆర్థిక సాయం, అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళితులపై దాడులు జరిగితే ఎమ్మార్పీఎస్ ఉపేక్షించదని హెచ్చరించారు. అనంతరం జిల్లాలోని 17 మండలాలు, నియోజకవర్గాలకు కొత్త ఇన్‌చార్జులను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.